SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక
చందా రేట్లు
దినపత్రిక ప్రతి—15పై. ఆదివారపుప్రతి—18పై
(ఆదివారం సంచికతోసహా) పోస్టుద్వారా
రూ.పై. రూ.పై.
సంవత్సరం — 63—00 | 3 నెలలు — 15—75
6 నెలలు — 31—50 | నెలకు — 5—25
మేనేజరు, ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ** విజయవాడ శుక్రవారం 20-8-1971 Regd. E. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 139 6 పుటలు 15 పైసలు

మార్కెట్‌కు విరివిగా ధాన్యం వచ్చినప్పుడే సేకరణకు ఏర్పాట్లు

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రమంత్రి ఫకరుద్దీన్ అహ్మద్ సూచన

వచ్చే సంవత్సరాలలో ధాన్య సేకరణ సమస్యలపై రాష్ట్ర ఆహార మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 :

ముందు ఆహారధాన్యాల ఉత్పత్తి భారీఎత్తున పెరిగి, మార్కెట్‌కి సరుకు విపరీతం రాగలదని భావిస్తున్నందున, ఆహార ధాన్యాల సేకరణ చర్యలను బాగా ముందుగా రూపొందించుకోవలసిందని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఫకరుద్దీన్‌ఆలీ అహ్మద్ రాష్ట్రాలను నేడు కోరారు.

ధాన్యసేకరణ, తరలింపు, మార్కెటింగ్, నిల్వలకు సంబంధించిన సమస్యలను గూర్చి చర్చించేందుకు ఏర్పాటైన రాష్ట్ర ఆహార మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ సూచన చేశారు.

ఈ సంవత్సరం ఆరంభంలో మార్కెట్‌లోకి భారీ ఎత్తున గోధుమ రావడంతో కలిగిన ఇబ్బందుల దృష్ట్యా ఈ ఏర్పాట్లను సమీక్షించవలసి ఉన్నదని రాష్ట్ర మంత్రులకు శ్రీ అహ్మద్ చెప్పారు.

1970—71లో 230 లక్షల టన్నులకు పైగా గోధుమ పండినట్లు అంచనా వేయబడిందని, (ఇది అంతకుముందు పండిన పంటకంటే 30 లక్షలు టన్నుల అధికం) ఇందుకు అనుగుణంగా సేకరించేగోధుమ ప్రమాణం కూడా పెరుగుతున్నదనీ ఆయన వివరించారు.

గోధుమల సేకరణ లక్ష్యం ఈ ఏడాది అధిగమించబడిందని యిలా జరగడం యిదే తొలిసారి అని మంత్రి చెప్పారు. వ్యవసాయక ధరల సంఘం 40 లక్షల టన్నుల గోధుమ సేకరించాలని నిర్ణయించగా 50 లక్షల టన్నుల గోధుమ సేకరణ ఈవరకే జరిగిందని ఆయన తెలిపారు. సేకరణ చర్యలు మామూలు ప్రకారం ఏడాది పొడువునా జరుగుతాయని లక్ష్యంకన్న 15 లేక 20 లక్షల టన్నుల గోధుమలు హెచ్చుగా సేకరించడం జరగవచ్చునని ఆయన చెప్పారు.

వరిపంట పరిస్థితి

రాబోవు రాబీ సీజన్‌కు పథక రచనకు చాలినంత వ్యవధి వున్నదని అక్టోబరు— నవంబర్ మాసాల నుంచి ప్రారంభమయే ఖరీఫ్ సీజన్‌కు సన్నాహాలు వెంటనే జరపవలసి వున్నదని ఆయన అన్నారు. 1970—71 లో బియ్యం ఉత్పత్తి మొత్తం మీద 20 లక్షల టన్నుల కన్నా కొంచెం ఎక్కువ పెరిగిందని ఆయన చెప్పారు. కొన్ని రాష్ట్రాలలో మినహా మిగతా చోట్ల వరి పంట బాగా పండే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు.

ఈ ఏడాది కొన్ని రాష్ట్రాలలో, ముఖ్యంగా ఆంధ్రా, పంజాబ్, మధ్యప్రదేశ్‌లలో బియ్యం మిగిలి వున్నదని, పంజాబ్, ఆంధ్రలలో ధాన్యానికి చెప్పుకోదగ్గంతగా మద్దతు ధర చర్యలు గైకొనవలసి వున్నదని ఆయన వివరించారు.

వచ్చే సీజన్‌లో, అంతా సవ్యంగా జరిగితే మరి కొన్ని రాష్ట్రాలలో ధాన్యాన్ని మద్దతు ధరలకు కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేయవలసి రావచ్చునని ఆయన తెలిపారు.

బొన్నలు మొదలైన ముతక ధాన్యాల ఉత్పత్తి పెరిగినందున ఖరీఫ్ పంటల కాలంలో వాటికిమద్దతు ధరల చర్యలకు ఏర్పాట్లు చేయవలసి రావచ్చునని శ్రీ అహ్మద్ చెప్పారు, చాలా రాష్ట్రాలలో ఈ ఏడాది ఈ పంటల పరిస్థితి స్థూలంగా బాగానే వున్నదని ఆయన అన్నారు.

వచ్చే ఏడాది కోసం నిల్వలు, రవాణాకు గాను ఒక సమన్వితమైన అఖిలభారత ప్రణాళికను ప్రస్తుతం ప్రభుత్వం తయారు చేస్తున్నదని వ్యవసాయమంత్రి చెప్పారు. అన్ని రాష్ట్రాల అవసరాలు మదింపు చేయడం జరుగుతున్నదని ప్రణాళికను ఖరారు చేసే ముందు వాటిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

దీర్ఘకాలిక నిల్వల ప్రణాళికలను ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం సమీక్షిస్తున్నదని, ఈ సంఘం నివేదిక త్వరలో అందగలదని భావించబడుతున్నదని ఆయన వెల్లడించారు.

ఈ లోగా నిల్వల ఏర్పాట్లు విస్తరణ, మెరుగుదల కార్యక్రమం త్వరితం చేయడానికి రాష్ట్రాలు చర్య గైకొనాలని ఆయన అన్నారు. ఆహార ధాన్యాలను రైళ్లలో రవాణా చేయడానికి అనుబంధంగా రోడ్డు రవాణా ద్వారా సంపదన్ని పెంచడానికి గల అవకాశాలను పరిశీలించాలని ఆయన రాష్ట్రాలకు సూచించారు.

సేకరణ చర్యలను క్రమబద్ధం చేయడం అత్యవసరమని చెబుతూ, దళారీలను తొలగించాలన్నది ప్రభుత్వ సేకరణ విధానంలో ప్రధాన లక్ష్యమని శ్రీఅహ్మద్ చెప్పారు.

కొత్త మార్కెట్లు ఏర్పాటు చేయడానికి రాష్ట్రాలు దళవారీ కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు.

దురాచారాలను తొలగించడానికి, ఫిర్యాదుల పై త్వరగా దర్యాప్తు జరపడానికి ఆహార వాణిజ్య సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి తగు యంత్రాంగాన్ని రూపొందించాలని ఆయన అన్నారు.

బొంబాయి, ఆగస్టు 19 : గుజరాత్, హర్యానా, పంజాబ్, మైసూరు రాష్ట్ర ప్రభుత్వాలు కోరిన రుణం మార్కెట్‌లో లభించినందున గురువారం మధ్యాహ్నానికి వాటి రుణ పత్రాల విక్రయం వివరించారు.

హైదరాబాదులో కొత్త సిగరెట్ ఫ్యాక్టరీ

హైదరాబాదు, ఆగస్టు 19: హైదరాబాదులో రు. 61 లక్షల పెట్టుబడితో సాలుకు 36,000 లక్షల సిగరెట్లు తయారు చేయగల కొత్త సిగరెట్ ఫ్యాక్టరీ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు మీద కేంద్ర ప్రభుత్వం వారు మెస్సర్స్ నవభారత్ ఎంటర్ ప్రయిజెస్ ప్రయివేట్ లిమిటెడ్ వారికి ప్రాథమిక ఉత్తర్వు మంజూరు చేశారు.

ఈ ఫ్యాక్టరీలోని అన్ని విభాగాలలోను 227 మందికి పని లభిస్తుంది.

బ్రతికినంత కాలం 'ఖుషీ'గా బ్రతుకాలి
ఈ ఆనందం కొరకు ఏంచేసినా తప్పులేదు.
ఈ ఆనందం లేనిదే జీవితం అందవిహీనం.
అందుకే తన్నితంపులను ఎదురించాను, ఇల్లు అప్పుల వాళ్లకి అంకితం చేశాను. నేను చేసినది తప్పో, ఒప్పో మీరే చప్పండి!
సాగర్ ఫిలింస్
భాగ్యవంతుడు
మళ్లీ మళ్లీ చూడవలసిన చిత్రం!
విజయ రిలీజ్
VIJAYA

చక్రవర్తి చిత్రాలయం వారి సమర్పణ
గూఢచారి 115
దర్శకత్వం: B.R. పంతులు నిర్మాత: M.R.K. శర్మ
సంగీతం: కె. చక్రవర్తి
దిగ్విజయమవుతూ ప్రదర్శింపబడుచున్న పూర్తి పరదేశీ నేపథ్యం
విశాఖపట్నం నవరంగ్
రాజమండ్రి: స్వామి
సంటూరు: శ్రీనివాస్
ఆంధ్ర చిత్రాలయ
పి.డి.కె. జయశీల్
డైరెక్టరు: చక్రపాణి

తిరుమలకొండపైకి ప్రవేశ రుసుము వసూలు: మంత్రులకు మినహాయింపు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 19 :

తిరుమల కొండలకు పోవునప్పుడు అలిపిరి ద్వారం వద్ద (టోల్—గేట్) రెండు రూపాయల ప్రవేశ రుసుంచెల్లింపుపుండి మంత్రులను మినహాయించారా? అన్న శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి ప్రశ్నకు నేడు శాసన సభలో సమాధానం చెబుతూ, దేవాదాయ ధర్మాదాయశాఖా మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు మంత్రుల వద్ద నుండి ప్రవేశ రుసుము వసూలు చేయడంలేదని అన్నారు.

తిరుపతి నియోజక వర్గ శాసనసభ్యుడు ఈ ప్రవేశ రుసుము చెల్లింపు నుండి మినహాయింపబడలేదని మంత్రి చెప్పారు. దేవస్థానం ధర్మకర్తల సంఘ సభ్యులు తిరుపతి కొండ మీదికి దేవస్థానం కార్లలో వెడతారు కాబట్టి వారి వద్ద నుండి కూడా ప్రవేశ రుసుము వసూలు చెయ్యబడదని శ్రీ రామలింగరాజు అన్నారు.

రాష్ట్రంలోని ఆలయాలలో వేద పాఠశాలలను ప్రారంభించే ఆలోచన ప్రభుత్వానికి లేదని, సంస్కృత విద్య విద్యాలయమును నెలకొల్పే విషయమై ప్రభుత్వం ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదని, శ్రీ ఎ.ఈశ్వరరెడ్డికి విద్యామంత్రి తెలియజేశారు.

హైదరాబాదు, ఆగస్టు 19 : దక్షిణ మధ్యరైల్వే మొబయిల్ క్లెయిమ్స్ ఆఫీసు ఈ నెల 21న పాలకొల్లులోను, 25న రాయచూర్‌లోను, 26న యాదగిరిలోను, 30న హుబ్లీలోను పనిచేస్తుందని ప్రకటన జరిగింది.

ముఖ్యమంత్రికి నల్ల జెండాలు

కరీంనగర్‌లో సంఘటన: ఎం.పి.లతోసహా పలువురి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం హరిజన, గిరిజన సభల సందర్భంగా కరీంనగర్ పట్టణానికి వెళ్లినప్పుడు ఊరి బయట ఒక పెద్ద గుంపు వల్ల జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు.

జన సమూహం ఆటంకాన్ని తొలగించడానికి పోలీసులు లాఠీలు ప్రయోగించారు. దెబ్బలు తగిలిన వందలాది జనంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ సత్యనారాయణరావు, శ్రీ తులసిరాం కూడా వున్నారని, ప్రజాసమితి వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ ఇద్దరు పార్లమెంట్ సభ్యులను, యిద్దరు విద్యార్థి నాయకులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

తర్వాత సభ జరిగిన ప్రాంతంలో కూడా ప్రదర్శకులు ముఖ్యమంత్రి వ్యతిరేక నినాదాలు చేశారని, పోలీసు బందోబస్తుతో సభ జరుపుకోవడం, వ్యతిరేక నినాదాలు చేసినవారిని పోలీసులు లాఠీలతో చెదరగొట్టడంకూడా జరిగిందని ప్రజాసమితి వర్గాలద్వారా తెలియవచ్చింది.

అధికారవర్గంలో విచారించగా, కొందరు అల్లరిజనం దారికి అడ్డంవచ్చి, దౌర్జన్యానికి తలపడగా పోలీసులు లాఠీబలాన్ని చూపి జనాన్ని చెదరగొట్టారని తెలియజేశారు.

ముఖ్యమంత్రి వేటిర్యాత్రి కరీంనగర్ మంచిరిగెల్ల వెడతారు. రేపు జగత్యాల, మెట్టుపల్లి ప్రాంతాలు సర్వటిస్తారు. ముఖ్యమంత్రి తోపాటు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ జగపతిరావు ప్రభృతులు కరీంనగర్ పర్యటనలో పాల్గొంటున్నారు.

వైద్యశాఖ డైరెక్టర్‌పై అవినీతి ఆరోపణలు

వెంటనే దర్యాప్తు జరుపగలమని శాసన సభలో మంత్రి శ్రీ అన్సారీ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 : రాష్ట్ర ఆరోగ్య, వైద్యశాఖ డైరెక్టరుపై, వైద్యశాఖ డైరక్టొరేటిచే అక్రమకొనుగోలు, ఇతర అక్రమ చర్యలను గూర్చి వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేయిస్తుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీఅన్సారీ శ్వాళ రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

ఆరోగ్య, వైద్య డైరక్టొరేటిచే పరికరాల కొనుగోలులో జరిగిన అక్రమ చర్యలు ఆ శాఖ డైరక్టర్ అనుసరిస్తున్న అక్రమ విధానాల గూర్చి డాక్టర్ టి. ఎస్. మూర్తి, శ్రీ రావిపాటి సూర్యనంద, శ్రీ అప్పదాస మాధవరావు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి పై ప్రకటన చేశారు.

వైద్యశాఖ డైరెక్టర్ ఆసుపత్రులకు అవసరమున్న పరికరాలను కొనుగోలు చేయడానికి డబ్బులేదని చెబుతూ, ఆసుపత్రి అధికారులు వద్దంటున్న పరికరాలు కొని వారి నెత్తిన రుద్దుతున్నారని డాక్టర్ మూర్తి ఆరోపించారు.

ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ రద్దు అయిన తరువాత కూడా వైద్యకళాశాలలలో పని చేస్తున్న అధ్యాపకులు, వైద్యశాఖను నిర్వహిస్తున్న అధికారులు ప్రైవేట్ ప్రాక్టీసు చేయడాన్ని ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ వైద్యశాఖ డైరెక్టరు స్వయంగా షేవాయ్ నర్సింగ్‌హోమ్‌లో శస్త్రచికిత్సలు చేయడం కంచెయే చేనుమేసినట్లు ఉన్నదని డాక్టర్ మూర్తి అన్నారు.

సావధాన తీర్మానంపై మంత్రి ప్రకటన చేస్తూ పరికరాల కొనుగోలులో ఏ విధమైన అక్రమ చర్యలు జరుగలేదనిఅన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి జోక్యం చేసుకుని మీరు వైద్య శాఖ డైరెక్టర్ వ్రాసి ఇచ్చిన సమాధానాన్నే చదువుతున్నారా అని మంత్రిని ప్రశ్నించారు.

మంత్రి : అవును.

సభాపతి : వైద్యశాఖ డైరెక్టరు పైన సభ్యులు కొన్ని ఆరోపణలు చేశారు. వాటన్నిటినీ పూర్తి విచారణ చేయించండి.

మంత్రి : అట్లాగే చేయిస్తాము. వైద్యశాఖ కార్యదర్శిని విచారణ చేయమంటాము. ఆర్థిక శాఖ కార్యదర్శిని కూడా ఈ విషయం పరిశీలించమంటాము.

సభాపతి శ్రీ సుబ్బారెడ్డి ఈ నెలాఖరుకు విచారణ నివేదిక సభకు అందజేయుమని మంత్రిని ఆదేశించారు.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహణలో అవకతవకలు

శాసనసభలో ఆరోపణలు : సభలో గందరగోళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 :

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహణా నిర్వహణలో జరుగుతున్న అవకతవకలపై నేడు రాష్ట్ర శాసనసభలో తీవ్రమైన గందరగోళం జరిగింది.

సభ వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, వ్యవసాయ పరిశ్రమల సంస్థ అనుబంధ శాఖల పద్దుల పై చర్చ జరుపుతున్నప్పుడు స్వతంత్ర పార్టీ ఉపనాయకుడు శ్రీ బి. రత్నసభాపతి విశ్వవిద్యాలయం పాలనా నిర్వహణలో ఉపాధ్యక్షునిపై అనేకమైన ఆరోపణలు చేసిన సందర్భంలో ఈ గందరగోళం జరిగింది. ఈ ఆరోపణలు చేస్తున్నప్పుడు శ్రీ రత్నసభాపతికి పలుమార్లు కాంగ్రెస్ సభ్యులు అడ్డు తగిలారు.

విశ్వవిద్యాలయం పాలనలో అవకతవకలు జరుగుతున్న మాట నిజమేనని, అయితే వాటికి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ బాధ్యుడు గాని ఉపాధ్యక్షుడు గాదని శ్రీ పి. గోవర్ధనరెడ్డి (కొ. కాం.) అన్నారు. ఈ అవకతవకలు గత అయిదారు సంవత్సరాలుగా జరుగుతున్నాయని ఇందుగురించి విచారణ జరిపించాలని శ్రీ గోవర్ధనరెడ్డి అనినప్పుడు ప్రతిపక్ష సభ్యులు అందరూ హర్షం తెలుపుతూ బల్లలు బాదారు.

అలాయితే వాటికి ఉపాధ్యక్షుడు మాత్రం బాధ్యుడు కాదని ఆయన గట్టిగా వాదించినా, ప్రతిపక్ష సభ్యులనేక మంది లేని అందుకు ఆగ్రహమైన ఆగ్రహం వ్యక్తపరుస్తూ కేకలు వేయడం ప్రారంభించే సరికి కాంగ్రెస్ పక్ష సభ్యులు కూడా ఉద్రేకంతో ఎదురు కేకలు వేయడం జరిగింది. దీనితో సభలో కొన్ని క్షణాలు బాగా ఉద్రిక్తపరిస్థితి ఏర్పడింది.

సభాపతి కొందరు సభ్యులు చేసిన ఆభ్యంతరకరమైన వ్యాఖ్యానాల కొన్నింటిని సభ రికార్డులనుంచి తొలగించుంత వరకు కొత్త కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యుల మధ్య ఈ వ్యవహారంపై ఘర్షణ జరిగింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవహారాలు నేడు సభలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. ప్రభుత్వం సత్వరమే ఈ విశ్వవిద్యాలయం పాలనలో జరుగుతున్న లోపాలను సవరించాలని పదేపదే చెప్పారు.

పైన పేర్కొన్న పద్దులు అన్నింటిపైన నేడు చర్చ ముగిసింది. ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు చర్చకు రేపు సమాధానాలు ఇస్తారు.

చర్చకు నేడు శ్రీ రత్నసభాపతి ముగింపు చెబుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయంఏమాత్రం సరిగా నిర్వహింపబడటం లేదని ఆందోళన వెలిబుచ్చారు. ఆంధ్ర ప్రాంతం విద్యార్థులు విశ్వవిద్యాలయం ఆవరణలో నుండి చదువుకొనే వాతావరణం అక్కడ లేకుండా పోయిందని ఆయన విచారం వ్యక్తపరచారు. నీ రాజకీయాలలో సంబంధం లేని ఆ విద్యార్థులను బస్సులలో నుంచి బయటకు ఈడ్చి కొట్టిన సందర్భాలు ఆడ పిల్లలను అవమానించిన సందర్భాలు అనేకం వున్నాయని వీటికి బాధ్యులు అక్కడ వున్న కొందరు ఉపాధ్యాయులని ఆయన ఆరోపించారు.

ఈ అత్యాచారాలను గురించి అంతరంగిక వ్యవహారాల మంత్రి కట్టుదిట్టంగా దర్యాప్తు జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ చిన్న సంఘటన జరిగినా దర్యాప్తు జరిపే మంత్రి ఇందుగురించి విచారణ చేయించక పోవడానికి గల కారణాలు ఏమిటో తెలపాలని ఆయన అడిగారు.

వ్యవసాయ మంత్రి శ్రీ కోటాని వెంకటరత్నం : కొన్ని సంఘటనలు జరిగిన దరిమిలా రాంపుమీర్‌లో కళాశాలను మూసివేశాము. ఉద్రేకం రెచ్చగొట్టే మాటలు మాట్లాడితే లాభం లేదు.

శ్రీ రత్నసభాపతి: ఉద్రేకం కాదు. అక్కడ పరిస్థితులు చక్కదిద్దే పుస్తకాలు ఏమి నుండో నేర్చుకుని చెప్పగలరా?

మంత్రి: నుండో పైనేలు చేసుకుని మొగలను. నాటి పరిస్థితులలో ఉద్రేకాలు చెలరేగే విధంగా మాట్లాడారు.

శ్రీ రత్నసభాపతి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాలనలో జరుగుతున్న అక్రమాలను వివరిస్తు

(మిగతా 4వ పేజీలో)

అప్పాపురం కాల్వ అభివృద్ధి పథకం

ప్రభుత్వం సంజాయిషీ : మంత్రి శ్రీ సిద్ధారెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 19 : అప్పాపురం కాల్వ అభివృద్ధి పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు నేడు రాష్ట్ర శాసన సభలో నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ శిలం సిద్ధారెడ్డి చెప్పారు.

శ్రీ ప్రగడ కోటయ్య ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ పెదదొడ్డి కాల్వ క్రింద గల ఆయకట్టు ప్రాంతమంతా పంటలు వేశారని, అప్పాపురం కాల్వ క్రింద గల 21 వేల ఎకరాలకు 19 వేల ఎకరాలు సాగులోకి తేబడినవని చెప్పారు. మిగతా పెద్ద పంటలు వేయలేదని తెలిపారు.

ఎకరాలు ఈ నెలాఖరునాటికి సాగులోకి తీసుకురాబడ గలవని ఆయన తెలిపారు.

ఆయకట్టు లోతట్టు భూములకు వీరు సరఫరా అయ్యేట్లు చూడవలసిందిగా అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు పంపినదని కూడా మంత్రి చెప్పారు.

కాల్వలకు గండ్లు పడినందున లోతట్టు ప్రాంతాలలోని రైతులు తమ భూములకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని తొలుత శ్రీ ప్రగడ కోటయ్య చెప్పారు. అప్పాపురం కాల్వ క్రింద గల ఆయకట్టులో పదివేల ఎకరాలలో

కర్నూలు - కడప కాల్వ ఆయకట్టుకు పూర్తి సప్లయి

ప్రభుత్వం హామీ: మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 : కర్నూలు—కడప కాలువ కింద గల ఆయకట్టుకు తగినంత నీటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని అయితే తుంగభద్ర నుండి రాష్ట్రానికి ఎంత నీరు రావాలన్న విషయం నదీ జలాల వివాద ట్రిబ్యునల్ నుండు ఉన్నదని ట్రిబ్యునల్ నిర్ణయం తరువాత ప్రభుత్వం ఆయకట్టుకు నీటి సరఫరా గురించి శాశ్వత ఏర్పాటు చేస్తుందని శ్రీ జి. తమ్మారెడ్డి ప్రశ్నకు మంత్రి బదులుగా చెప్పారు.

కర్నూలు జిల్లాలోని పరదరాజుల ప్రాజెక్టు నిర్మాణం కొరకు ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాన్ని కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంస్థ అంగీకరించినందున డాం నిర్మాణానికి కొత్త స్థలం కొరకు అన్వేషణ చేస్తున్నారని పర్యవసానమేమిటని పారుదల మంత్రి శ్రీ కొండా నారపరెడ్డి, శ్రీ కె. ఈశ్వరరెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మొదట అనుకున్న స్థలంలో కడితే ప్రాజెక్టు నిర్మాణానికి రు 110 లక్షలు అవుతుందని అంచనా వేశారని, ఇందు ప్రాజెక్టులు అయినదున ప్రజలకోసం చేర్చే విషయాన్ని కేంద్ర ప్రజల విద్యుచ్ఛక్తి సంస్థ అనుమతి అడుగుతామని మంత్రి చెప్పారు.

శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ ప్రగడకోటయ్య మరియు అప్పారావు ప్రభృతులు జూలూరు పాడు, పోరుమామిళ్ల శాఖామంత్రి సమీపాన ఇటీవల పోలీసులు ఫిరం నుండి కాలువ రెండవ మైలు వద్ద పడ్డ అవసరమైన భూములు ఇంతవరకు సేకరించకపోవడం ఎందుకని విడుదల చేయలేదని చెప్పారు.

జూన్ 1972 వరకు మొదటి మురుగు కాల్వపై ఆక్విడక్టు నిర్మాణం పూర్తి చేయబడుతుందని మంత్రి అన్నారు.

డాక్టర్ హరిశ్చంద్ర ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్

హైదరాబాదు, ఆగస్టు 19: డాక్టర్ హరిశ్చంద్ర, ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రొఫెసర్, నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంటును ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. డాక్టర్ పి. ఆర్. రెడ్డిని డాక్టర్ హరిశ్చంద్ర స్థానే నిలోఫర్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా నియమించారు.

ఆంధ్రలో ఎస్. టి. సి. చే జనపనార కొనుగోలు

విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఆంధ్రప్రదేశ్ ఉత్తరజిల్లా, ఒరిస్సా, బీహార్‌లలో జనపనార ధరలు రోజురోజుకు పడిపోతున్నందున మద్దతు ధరలకు కొనుగోలు చేయవలసిందిగా భారత జనపనార కార్పొరేషన్, ప్రభుత్వవాణిజ్య సంస్థలను విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖ నేడు ఆదేశించింది.

విదేశీ వాణిజ్య శాఖామంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు పార్లమెంటు రెండు సంస్థల అధికారులతో జనపనారకమిషనర్‌తోను చర్చలు జరిపారు. నేటి పరిస్థితి ధరలు తగ్గిపోవడానికి గాను ఈ రాష్ట్రాలలో నిర్బంధ నియామకాలకి శక్తివంతమైన చర్యలకన్నా గైకొనవలసిందని ఈ రెండు సంస్థలను కోరడం జరిగింది. ఈ సంస్థల ఉద్యోగులు నారం రోజులలోగా రైతులకు అనుభవంలోకి రావాలని శ్రీ మిశ్రా కోరారు.

మద్రాసు, ఆగస్టు 19 : తమిళనాడు, శాసనసభ సభాపతి శ్రీ కె. ఎ. మతియాలగన్ నెమ్మదిగా 3 నుండి 18 వరకు కమిటీలను నియమించారు. పూర్తిలో జరిగే 17 కాన్సిస్టెన్సీ సమావేశానికి హాజరు అవుతారు.

పైడ్యశాఖ డైరెక్టర్‌పై అవినీతి ఆరోపణలు

వెంటనే దర్యాప్తు జరుపగలమని శాసన సభలో మంత్రి శ్రీ అన్సారీ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 : రాష్ట్ర ఆరోగ్య, వైద్యశాఖ డైరెక్టరుపై, వైద్యశాఖ డైరక్టొరేటిచే అక్రమకొనుగోలు, ఇతర అక్రమ చర్యలను గూర్చి వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేయిస్తుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీఅన్సారీ శ్వాళ రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

ఆరోగ్య, వైద్య డైరక్టొరేటిచే పరికరాల కొనుగోలులో జరిగిన అక్రమ చర్యలు ఆ శాఖ డైరక్టర్ అనుసరిస్తున్న అక్రమ విధానాల గూర్చి డాక్టర్ టి. ఎస్. మూర్తి, శ్రీ రావిపాటి సూర్యనంద, శ్రీ అప్పదాస మాధవరావు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి పై ప్రకటన చేశారు.

వైద్యశాఖ డైరెక్టర్ ఆసుపత్రులకు అవసరమున్న పరికరాలను కొనుగోలు చేయడానికి డబ్బులేదని చెబుతూ, ఆసుపత్రి అధికారులు వద్దంటున్న పరికరాలు కొని వారి నెత్తిన రుద్దుతున్నారని డాక్టర్ మూర్తి ఆరోపించారు.

ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ రద్దు అయిన తరువాత కూడా వైద్యకళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు, వైద్యశాఖను నిర్వహిస్తున్న అధికారులు ప్రైవేట్ ప్రాక్టీసు చేయడాన్ని ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ వైద్యశాఖ డైరెక్టరు స్వయంగా షేవాయ్ నర్సింగ్‌హోమ్‌లో శస్త్రచికిత్సలు చేయడం కంచెయె చేనుమేసినట్లు ఉన్నదని డాక్టర్ మూర్తి అన్నారు.

సావధాన తీర్మానంపై మంత్రి ప్రకటన చేస్తూ పరికరాల కొనుగోలులో ఏ విధమైన అక్రమ చర్యలు జరుగలేదనిఅన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి జోక్యం చేసుకుని మీరు వైద్య శాఖ డైరెక్టర్ వ్రాసి ఇచ్చిన సమాధానాన్నే చదువుతున్నారా అని మంత్రిని ప్రశ్నించారు.

మంత్రి : అవును.

సభాపతి : వైద్యశాఖ డైరెక్టరు పైన సభ్యులు కొన్ని ఆరోపణలు చేశారు. వాటన్నిటినీ పూర్తి విచారణ చేయించండి.

మంత్రి : అట్లాగే చేయిస్తాము. వైద్యశాఖ కార్యదర్శిని విచారణ చేయమంటాము. ఆర్థిక శాఖ కార్యదర్శిని కూడా ఈ విషయం పరిశీలించమంటాము.

సభాపతి శ్రీ సుబ్బారెడ్డి ఈ నెలాఖరుకు విచారణ నివేదిక సభకు అందజేయుమని మంత్రిని ఆదేశించారు.

ప్రతి శుక్రవారం
శ్రీ వేంకటేశ్వరునికి
అభిషేకం జరుగును.
శ్రీ స్వామివారికి జరిగే
శుక్రవారాభిషేకం
మావి ఆనందించండి.
తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యం
శ్రీవేంకటేశ్వర వైభవం
మావి తరించండి!
LAKSHMI
లక్ష్మీ ఫిలిం

అతి త్వరలో!
4 వత్సరాలు అంతులేక్కని హంతకులు!
నవీన నిశ్చిత్ అర్పనా సోనియా నరవర్ని దేవేన్ వర్మ అరుణా ఇరాని
ఒంపుకొని నటించిన L.B. ఫిలిమ్స్
గుండెలు చెదిరి పోయే దృశ్యాలు
కడుపు పుబ్బు నవ్వులు
బుద్ధా మిల్ గయా
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం R.D. బర్మన్
దర్శకత్వం హృషీకేశ్ ముఖర్జీ
నాయుడు దర్శకత్వం

జ్యోతిషము

ఏది రాశో లేదో నం. వారి పూర్వ జాతకము, సమస్యలు తెలి పదలచే (వాసెలు. పేరు, వయసు తెలిపి వ్రాయుట. శ్రీ పలుదుంబెల్ జ్యోతిషాలయం ఒంగోలు (వి. పి.)

నోటిఫికేషన్

రాయవరంద్ర కోర్టు అను పేరుగల నేడు 1969 టిగెంలను 31 వ తేదీనుండి ఆర్.శ. పబ్లిసిటీయిస్తు భాగస్వామిగా విరమించుకొన్నా మయము, నేటి తేదీనుండియు అటువ్వే నుండియు నై కంపెనీ తాలూకు బాకీలు వసూలు యిట్టి సంబంధములేవని ఇందు వెంట ప్రకటించడమైనది. రామచంద్రన్ కోట్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

10000 మీటర్ల వాటర్‌ప్రూఫ్ కోటు నిడ్డ సప్లయి చేయుటకై టెండర్లు కోరుచున్నారు. టెండర్లలో తెలుపబడు కొటేషను రేట్లు యింటి అడ్వాన్సులు, రేటు యుండరాదు మరియు సెంట్రల్ స్టోర్స్ పి. డబ్ల్యు. డి, 6—53—4 వాల్తేర్ అవ్ లాండ్స్, విశాఖపట్నం—3 వారిచే 27 ఆగస్టు 1971 సా. 3—00 గంటల వరకు స్వీకరింపబడుతుంది. టెండరు నిబంధనలు సెంట్రల్ స్టోర్స్ పి. డబ్ల్యు. డి, 6—53—4 వాల్తేర్ అవ్ లాండ్స్, విశాఖపట్నం—3 వారిచే 6 సెప్టెంబరు 1971తేది సా. 3 గంటలవరకు స్వీకరింపబడును. టెండరు నిబంధనలు తెలుపబడును. టెండరు షెడ్యూళ్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారినుండి అన్ని పని రోజులలోనూ 26 ఆగస్టు 1971 సా. 3 గంటల వరకు పొందవచ్చును. ఇతరనిబంధనలలో మార్పు లేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
వైజాగ్ సెంట్రల్ డివిజన్.

సి. పి. డబ్ల్యు. డి. వైజాగ్

ఈ క్రింద వివరించిన పనికి టెండర్లు స్వీకరించు గడువు తేది 27 ఆగస్టు 1971 వరకు ఇంటు మూలముగా పాడిగింపబడ్డది.

మిస్టర్ భారత్ హోటల్స్ లిమిటెడ్ వారి విశాఖపట్నం వద్ద నిర్మాణ మగు మరియు నిర్మాణము— నెమ్మదిగా పని పేరిట— స్టెప్ III క్వార్టర్స్ 132 నెం. బర్లు. నిర్మాణము 3తి నెం. పబ్లికి కుటు ర్టర్ వాటర్‌స్టాండు, కాంపౌండ్‌వాల్స్— మిగిలు పని.

అంచనా విలువ రు: 331708— వివరము క్రింద యివ్వబడింది.

టెండర్ ఫారమ్— రు. 299110

ఇంటర్నల్ వాటర్ స్టాండు, కాంపౌండ్ వాల్స్— రు. 52598.

ధరావతు రు: రు. 8793.

పై తెలియజేయబడిన పనికి టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వైజాగ్‌సెంట్రల్‌డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి, 6—53—4 వాల్తేర్ అవ్ లాండ్స్, విశాఖపట్నం—3 వారిచే 27 ఆగస్టు 1971 సా. 3—00 గంటల వరకు స్వీకరింపబడతాయి. టెండరు నిబంధనలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారినుండి అన్ని పని రోజులలోనూ 26 ఆగస్టు 1971 సా. 3 గంటల వరకు పొందవచ్చును. ఇతరనిబంధనలలో మార్పు లేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
వైజాగ్ సెంట్రల్ డివిజన్.

సి. పి. డబ్ల్యు. డి. వైజాగ్

ఈ క్రింద వివరించిన పనికి టెండర్లు స్వీకరించు గడువు తేది 6 సెప్టెంబరు 1971 తేది వరకు యింటు మూలముగా పొడిగింపబడ్డది.

పెట్రోల్స్ భారత్ హోస్టెల్ అండ్ వెల్ఫేర్ లిమిటెడ్‌కు విశాఖపట్నం వద్ద బ్రహ్మ పని మరియు నిర్మాణము— నెమ్మదిగా పని పేరిట— స్టెప్ III క్వార్టర్స్ 132 నెం. బర్లు. నిర్మాణము 3తి నెం. పబ్లికి కుటు ర్టర్ వాటర్‌స్టాండు, కాంపౌండ్‌వాల్స్— మిగిలు పని.

అంచనా విలువ రు: 331708— వివరము క్రింద యివ్వబడింది.

టెండర్ ఫారమ్— రు. 299110

ఇంటర్నల్ వాటర్ స్టాండు, కాంపౌండ్ వాల్స్— రు. 52598.

ధరావతు రు: రు. 8793.

పై తెలియజేయబడిన పనికి టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వైజాగ్‌సెంట్రల్‌డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి, 6—53—4 వాల్తేర్ అవ్ లాండ్స్, విశాఖపట్నం—3 వారిచే 27 ఆగస్టు 1971 సా. 3—00 గంటల వరకు స్వీకరింపబడతాయి. టెండరు నిబంధనలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారినుండి అన్ని పని రోజులలోనూ 26 ఆగస్టు 1971 సా. 3 గంటల వరకు పొందవచ్చును. ఇతరనిబంధనలలో మార్పు లేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
వైజాగ్ సెంట్రల్ డివిజన్.

ఆంధ్రప్రదేశ్ - పబ్లిక్ వర్క్స్ శాఖ
(సిటి పారుదల శాఖ)

మూసరింపెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిల్, నెల్లూరు

టెండర్ నోటీసు 8/71—72

కాంట్రాక్టు పద్ధతి:— కేటు (1, 2 పనులకు)., ఎల్. ఎస్. మూడవ పనికి.

కిందనిచ్చిన టెండర్లు 1, IIమరియు III తరగతులలో (జి. ఒ.నం. 1077 పిడబ్ల్యు తే 10.7.67 ది (వకారం) రిజిస్టర్డు కాబడిన కాంట్రాక్టర్ల వద్దనుండి 3 వ అంబటముగా I మరియు II తరగతులకు చెందిన కంట్రాక్టర్ల దగ్గర నుంచి 1, 2 అబుటుమములకు మరియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థలనుండియు ఈ క్రింద కనుపరచిన పనులకుగాను నెల్లూరు సర్కిల్, మూసరింపెండింగ్ యింజనీరు (సిటిపారుదలశాఖ) నెల్లూరువారిచే తే 24.9.71 దిన సాయంకాలం 4 గం. ల వరకు తీసుకొనబడును. అదే రోజున సాయంకాలం గం 4.30 వి.లకు తెరువబడును.

వరుస క్రమము	పని పేరు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు ధరావతు రుసుము	పని పూర్తి చేయవలసిన కాలము.
1.	2.	3.	4.	5.
	కడప జిల్లా.	రు. పై.	రు.	
1.	కడప తాలూకా చెముళపల్లి దగ్గర, కప్పిర వాగునకు అడ్డముగా రిజర్వాయరును నిర్మించుట.	20—60	22,800	రెండు సంవత్సరములు
2.	రాయచోటి తాలూకా, కుషావతిదానికి అడ్డముగా రిజర్వాయరును నిర్మించుట.	20—60	18,900	ఒకటిన్నర సంవత్సరములు
3.	కడప తాలూకా, పెద్దధానరిపల్లి తెరువును పునరుద్ధరించుట. (కొనవ పని మాత్రము)	20—60	4,800	ఒక సంవత్సరము

1. టెండరు షెడ్యూళ్లకుగాను దరఖాస్తులు తీసుకొను ఆఖరుతేది 2.1.9.71. ఆ తేదికి పైబడి యిచ్చి నటువంటి దరఖాస్తులు సాధారణముగా ఆమోదించబడవు. డాక్యుమెంట్ల ఖరీదు దరఖాస్తులోనే చెల్లించవలెను.
2. టెండరు డాక్యుమెంట్లు మూసరింపెండింగ్ యింజనీరు వారి కార్యాలయములో తేది 18.9.71 నుండి కార్యాలయము పనివేళలు కాలములో పొందవచ్చును.(కార్యాలయము పనివేళలు కాలము గం. 10. 30 వి. నుండి సాయంకాలం 5 గం. ల వరకు.)
3. పిలి యింజనీరు వారి దగ్గర రూ. 50,000/డిపాజిటు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రం యీ పనులకుగాను, కనుపరచిన ధరావతుతో 2/5 వ వంతు మాత్రం చెల్లించిన చాలును.
4. నెల్లూరు సర్కిల్, మూసరింపెండింగ్ యింజనీరుగారు పై పనులకు వచ్చిన ఏ టెండరునూ లేక మొత్తం టెండర్లనూ లోపిచ్చుటకు పూర్తి హక్కులు కలిగియుండును.
5. ధరావతు మొత్తము రూ. 10,000 (రూపాయలు పదివేలు) మించినచో సదరు పనులకు పదివేలు పోను మిగిలిన ధరావతుకు షెడ్యూలు బ్యాంకుల నుండి తేదీదిన గ్యారంటీ బాండ్లు సమర్పించబడును.

యం. శివరామి రెడ్డి,
మూసరింపెండింగ్ యింజనీరు,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

భూమి తగాదా

ఒకని హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: నిన్న ఆదివారం మెట్లక్‌జిల్లా సిద్దిపేట మండలం అప్పాయిపల్లెలో ఆందోళన కమిటిమెంబరుని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్నటి యిబ్బందులు విచారించారు.

వారిని వ్యాపార మండలివారు తమ గోరి వర్గం చేసిన సిఫారసులో నిన్న ఆయన ప్రమేయిస్తూ తమ దేశంలోని ఒక ప్రాంతంలో జారి నిర్మాణాలు కొండ జరుపుతున్న పాకిస్తాన్ ప్రభుత్వం తన దేశంలోని ఒక ఆదివాసి తెగ తుడిచిపెడుతున్నట్లు ఆయన ఆరోపించారు.

తమ దేశంలోని పనులన్నిటిని భారతీయులు రుద్ధ ఉండ్రాలు వాటికి పరిష్కారం పాడించాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని భారత రాష్ట్రపతి విమర్శించారు.

బంగ్లాదేశ్‌లోని శిరారాలను లుప్తులు మరుగునగా తలపిస్తున్న దేశాలలో తప్పనిసరిగా యీ విషయమై ఆందోళన బయలుదేరుతుంది. అంతర్జాతీయ సమాజం తరఫున తాత్కాలికంగా మాత్రమే బంగ్లాశరణార్థులకు భారత్ ఆశ్రయం యిస్తున్నదని రాష్ట్రపతి తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్ పరిణామాల పట్ల సమీప దేశాల ఉదాసీనతను ప్రదర్శించటానికి అయా రాజ్యాల అధికార రాజకీయాలకు లోబడిపోవటమే కారణమని రాష్ట్రపతి విమర్శించారు.

బంగ్లా పరిణామాలపై విదేశాలలో ఉదాసీనత

— రాష్ట్రపతి గిరి విచారం

లాంబాలు, ఆగస్టు 19: బంగ్లాదేశ్ పరిణామాలపట్ల ప్రపంచ రాజ్యాలలో కనబడ్డ పలచబడ్డ ఆందోళన కమిటిమెంబరుని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్నటి యిబ్బందులు విచారించారు.

వారిని వ్యాపార మండలివారు తమ గోరి వర్గం చేసిన సిఫారసులో నిన్న ఆయన ప్రమేయిస్తూ తమ దేశంలోని ఒక ప్రాంతంలో జారి నిర్మాణాలు కొండ జరుపుతున్న పాకిస్తాన్ ప్రభుత్వం తన దేశంలోని ఒక జాతిని తుడిచిపెడుతున్నట్లు ఆయన ఆరోపించారు.

తమ దేశంలోని పనులన్నిటిని భారతీయులు రుద్ధ ఉండ్రాలు వాటికి పరిష్కారం పాడించాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని భారత రాష్ట్రపతి విమర్శించారు.

బంగ్లాదేశ్‌లోని శిరారాలను లుప్తులు మరుగునగా తలపిస్తున్న దేశాలలో తప్పనిసరిగా యీ విషయమై ఆందోళన బయలుదేరుతుంది. అంతర్జాతీయ సమాజం తరఫున తాత్కాలికంగా మాత్రమే బంగ్లాశరణార్థులకు భారత్ ఆశ్రయం యిస్తున్నదని రాష్ట్రపతి తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్ పరిణామాల పట్ల సమీప దేశాల ఉదాసీనతను ప్రదర్శించటానికి అయా రాజ్యాల అధికార రాజకీయాలకు లోబడిపోవటమే కారణమని రాష్ట్రపతి విమర్శించారు.

పశ్చిమ పాకిస్తాన్ సైనికాధికారులు

రిమిగు... జరుగుతోంది ప్రవేశాన

రంగూన్, ఆగస్టు 19 : పశ్చిమ పాకిస్తాన్ సైన్యానికి చెందిన మరి కొందరు సైనికులు బెంగాలీ అధికారులు పశ్చిమ పాకిస్తానుకు సరిహద్దులను దాటి జమ్మూలో ప్రవేశించారని అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. వీరు ముక్తి బాహినీకూడా కొన్నిచోట్ల హిరాలు గమనారే. దానితో పశ్చిమ పాకిస్తాన్ నుంచి జమ్మూలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యానికి చెందిన తూర్పు బెంగాల్ అధికారుల సంఖ్య 132 కు చేరింది.

ఆహారధాన్య సేకరణపై రాష్ట్రమంత్రుల సభ

న్యూఢిల్లీ, ఆగస్టు 19: వివిధ రాష్ట్రాలలో ధాన్యసేకరణ సమస్యలపై సమీక్ష జరుపటానికి రాష్ట్రాల ఆహారశాఖమంత్రులు నేడు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ అధ్యక్షతన యిచ్చట సమావేశం జరుపుతున్నారు.

పోయిన సంవత్సరం 10 కోట్ల 98 లక్షలటన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కావటంతో యిబ్బంది లేగలు ధాన్య సమస్య ఎదురైందనీ, యీ సమస్య గురించి నేడు ఆహార మంత్రులు చర్చలు జరుపగలరనీ తెలుస్తున్నది.

గత నాలుగు సంవత్సరాలుగా గోధుమ పంట ఏయేటికాయేడు ఎక్కువగా వస్తుంటున్నది. పోయిన సంవత్సరం 2 కోట్ల 32 లక్షల టన్నులు పండింది. అందుచేత నష్ట సాయ ధరల సంఘం నిర్ణయించిన పరిమితి 40 లక్షల టన్నులకంటే ఎక్కువగానే 1971 రాబి సంటుపాలలో గోధుమ సేకరణ జరిగింది.

గోధుమమటుకే కాక బియ్యం, జొన్న, రాగి, మొక్కజొన్నధాన్యం సేకరణ కూడా నిర్ణీతపరిమితిని దాటిపోయింది. 1969—70లో కంటే 1970—71లో పరి పంటవేసిన ప్రాంతం 0.7 శాతం తగ్గినప్పటికీ ఉత్పత్తి మటుకు 5.7 శాతం పెరిగింది.

1970—71లో దేశం మొత్తం మీద 12 కోట్ల 39 లక్షల హెక్టార్లలో కాయధాన్యాలు, తృణధాన్యాలు వేయగా,10 కోట్ల 78 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగింది. 1969—70లో 12 కోట్ల 35 లక్షల హెక్టార్లలో పంటలు వేయగా 9 కోట్ల 95 లక్షల టన్నుల ధాన్యంఉత్పత్తి అయింది.

అంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి తగ్గుదల

రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కేరళ, హర్యానాలో అహారధాన్యాల ఉత్పత్తి అధికం కాగా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లలో యీ ఉత్పత్తి తగ్గిపోయింది.

పశ్చిమజర్మనీలో హెలికాప్టర్ పతనం

38 మంది సైనికుల మృతి

హెడెల్‌బర్గ్, (పశ్చిమజర్మనీ) ఆగస్టు 19: అమెరికా సైన్యానికి చెందిన ఒక హెలికాప్టరు నిన్న దక్షిణ జర్మనీలో ఆకాశంలోకి ఎగిరి పోవడంతో అందులో వున్న మొత్తం 38 మంది సైనికులు మరణించి పూర్తిగా భస్మమైనట్లు అమెరికా సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఆ హెలికాప్టరు తెల్లగా విడిపోయి ఒక అడవిలో కూలిపోయింది.

నిల్వార్, ఆగస్టు 19 : ఈ నెల 14వ తేదీన ఈశాన్య రహదారి రైల్వేలోని నిల్వార్ కరీంగంజ్ సెక్షనులో చార్‌బోలా వద్ద పండు గందు పాతరలతో గూడ్సు రైలు ప్రత్యేక వేయబడిన సంఘటన మందర్భంగా పోలీసులు ఇంతవరకు 9 మందిని అరెస్టు చేశారు.

ఇందిరా గాంధీతో చర్చలు

యూహ్యాఖాన్ సంసిద్ధత

పైలోలి, ఆగస్టు 19 : ఉద్రిక్తతను నివారించే ప్రయత్నములో భారత, పాకిస్తాన్ మధ్య గల సమస్యల గురించి చర్చించేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశం జరుపడానికి పాక్ అధ్యక్షుడు యూహ్యాఖాన్ తన సంసిద్ధతను ప్రకటించారు.

"సెంట్ లాక్రిక్స్ స్టాండర్డ్" అనే పత్రిక సంపాదకునికి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ యూహ్యాఖాన్ మాట్లాడుతూ భారత, తూర్పు బెంగాల్ సరిహద్దు పొడవునా నెలకి ఎలిశిల కలదు నియమించాలన్న ఉత్తరాంట్ ప్రతిపాదన మంచిదని అన్నారు.

భారతదేశం తిరుగుబాటుదార్లకు అక్రమ ప్రవేశదార్లకు శిక్షణ ఇచ్చి తూర్పుబెంగాలకు తిప్పి పంపుతున్నదని ఆయన ఆరోపించారు.

భారత్, రష్యా ఒప్పందం ధృవీకరణ

మాస్కో, ఆగస్టు 19: శాంతి, స్నేహ సహకారాలకు సంబంధించి గతవారంఢిల్లీలో జరిగిన ఒప్పందాన్ని అమలుజరిపే దిశ్యే ధృవీకరణ పత్రాలను భారత్, సోవియట్‌యూనియన్‌లు నిన్న బదలాయించుకున్నాయి.

ఈ సందర్భంగా సోవియట్ విదేశాంగ కార్యాలయం అతిథ్యమందిరంలో కొద్దిగా జరిగిన అధికార సభకు వలువురు సోవియట్ నాయకులు హాజరైనారు.

ధృవీకరణ పత్రాలపై రష్యా తరఫున విదేశాంగ ఉపమంత్రి వి. వి. కుజ్నెత్సోవ్, భారత్ తరఫున రాయబారి డాక్టర్ పి. ఎల్. కపూర్ సంతకాలు చేశారు.

జర్నలిస్టులచే సంపాదకుల ఎన్నిక

ప్రభుత్వ పతి రాజకీయపై ఈస్టర్న్ న్యూస్ పేపర్ ఎడిటర్స్ సంఘం విమర్శ

కలకత్తా, ఆగస్టు 19: వార్తాపత్రికలలో సంస్కరణలలో భాగంగా జైరాష్ట్రపతి పత్రికలలోని సభ్యులలో నుండి సంపాదకులను కార్మికులే ఎన్నుకోవాలనీ ప్రతి సంవత్సరం సంపాదకుడిని ఎన్నికలో జర్నలిస్టులు ఎన్నుకోవాలనీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను గురించి బహిరంగంగా చర్చ జరగాలని ఇండియన్, యూస్టర్న్ న్యూస్ పేపర్స్‌యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. ఆర్. ఇరానీ నిన్న కోరారు.

అయన నిన్న ఒక పత్రికా ప్రకటన జారీ చేస్తూ పై విజ్ఞప్తి చేశారు.

పాత్రికేయులే సంపాదకులను ఎన్నిక చేయడం ఇప్పటికున్న పరిస్థితులలో సాధ్యమేనా అని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఇంద్రకుమార్ గుజ్రాల్ ప్రశ్నించారనీ తెలిసింది. ఈ సమావేశానికి ఒకే ఒక సీనియర్ ఎడిటర్‌ను ఆహ్వానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులకు ముందు లుదా బిల్లును మంత్రి అందజేశారట. పార్లమెంటులో సంస్కరణలను గురించి ప్రభుత్వం చర్చించబడేలోపే అఖిలభారత పార్టీ పత్రికల సంపాదకుల సంఘంవారిని, ఇండియన్, ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సంస్థవారినీ ప్రభుత్వం ఆహ్వానించగలదని అభిప్రాయం సమాజపే. అయితే యిప్పుడు ప్రభుత్వం అనుసరించిన పద్ధతి అసాధారణమైనదనీ, ప్రభుత్వం చేయవలసిన పనికాదనీ అనే భావం సమాజంగా కలుగుతుందని ఆయన తమ ప్రకటనలో అన్నారు.

ఒకే సంస్థలో పనిచేసే ఉద్యోగులను ఆ సంస్థ నిర్వహణలో భాగం కల్పించాలన్న సూత్రాన్ని ప్రభుత్వం అమలు చేయదల్చితే మొదట తమ ఆదీనంలోగల ప్రభుత్వరంగ సంస్థలో దీనిని ఎందుకు అమలు పెట్టరాదు? పైగా అన్న పరిశ్రమలలో మారికి గానీ వార్తాపత్రికలలోనివి ఉద్యోగులుకూడ రాజకీయ పార్టీల ప్రలోభానికి లోనైక తప్పదని ప్రభుత్వానికి తెలిసే వుంటుంది. కనుక పత్రికలను రాజకీయ పార్టీలకు అప్పగించాలని ప్రభుత్వం కోరుతున్నదనే అనుకోవాల్సి వుంటుంది. ఇది పత్రికల నిర్వహణలో సంస్కరణ ఎలా అవుతుందో ప్రజలకు తెలియజెప్పే బాధ్యత ప్రభుత్వానికి వున్నదని అని శ్రీ ఇరానీ తమ ప్రకటనలో అన్నారు.

అతి త్వరలో ప్రధాని అమెరికా, ఫ్రాన్స్‌ల యాత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఒకటి, రెండు నెలల్లో అమెరికా, ఫ్రాన్స్ పశ్చిమ జర్మనీ, మరికొన్ని పాశ్చాత్యదేశాలలో పర్యటిస్తారు.

శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశంలో పై విషయాన్ని స్వయంగా ప్రకటించారు.

భారత—సోవియట్ మైత్రి ఒప్పందం గురించి చర్చించడానికి ఈ సమావేశం నిన్న సాయంకాలం ఏర్పాటయింది.

ఒప్పందానికి సక్రమాన్నం చెప్పడానికిగాను ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలను పార్లమెంటరీబోర్డు గమనించింది. ఈ ప్రయత్నాలను ప్రతిఘటించడంలో కాంగ్రెసువారులకు తెలియజెప్పడానికి తీసుకోవలసిన చర్యలను బోర్డు నిర్ణయించింది.

బంగ్లాదేశ్‌కు సత్వరం గుర్తింపుతెచ్చు ఒత్తిడి చేయడంకోసం ప్రతిపక్షాల బృందం చేసిన ఏర్పాటు దానిచేతనే జరిగింది శ్రీ జయప్రకాష్‌నారాయణ్ తీసుకొన్న చొరవ కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.

మార్కిసిజం నుంచి, దురాక్రమణ ప్రమాదం నుంచి దేశ ప్రయోజనాలను పరిరక్షించడానికి ఈ ఒప్పందం ఉద్దేశించబడిన దని శ్రీమతి గాంధి ఈ సమావేశంలో వివరించినట్లు తెలుస్తున్నది.

సోవియట్—భారత్ మైత్రి ఒప్పందం, దాని నట్ల వివిధ వర్గాల వైఖరి మొదలయిన వాటి గురించి చర్చించడానికి కాంగ్రెస్ కార్య వర్గం ఆగస్టు 24 వ తేదీన శుక్రవారం సమావేశమవుతోంది.

ప్రధానమంత్రి ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలను, బహుశా అమెరికాను సందర్శించగలరని త్వరలో వచ్చిన వార్త తెలుపుతోంది. భారత్ రష్యా ఒప్పందానికి ఈ పర్యటనకు సంబంధం లేదని అధికార వర్గాలవారు అంటున్నారు.

ఫ్రాన్సు, పశ్చిమజర్మనీల నుంచి కొన్ని సలహాలతో వచ్చిన అభ్యర్థనలు పురస్కరించుకొని శ్రీమతి గాంధి ఈ యాత్ర జరుపుతారు. అక్టోబర్ ఆఖరి వారంలోగాని, నవంబర్‌లోగాని అమె ఈ పర్యటనకు వెళ్లగలరని అంటున్నారు.

బంగ్లా శరణార్థులకు మరో రు. 7.5 కోట్లు

అమెరికా సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: భారతదేశంలో గల బంగ్లా శరణార్థుల సహాయానికై ఉమ్మడి రాజ్య మిత్రి పరిపాలనలో గల శరణార్థుల కమిషనర్‌కు మరో కోటిడాలర్లు (7.5కోట్ల రూపాయలు) అమెరికా అందజేస్తున్నట్లు అమెరికా రాయబారి శ్రీ కీటింగ్ నిన్న యిచ్చట ప్రకటించారు.

శరణార్థులకు పాకలు నిర్మించటానికీ, శరణార్థుల శిబిరంలో నీటిసౌకర్యాలు మెరుగు పర్చటానికీ, 200 భారతీయ వైద్య బృందాలకు అవసరమైన వాహనాలు కొనుగోలుకు, సిబ్బంది శిక్షణకు యీ డబ్బును వినియోగిస్తారు.

"నిరక్షరాస్యత నిర్మూలనలో ప్రభుత్వ వైఫల్యం"

విద్యామంత్రి ప్రసంగంపై శాసన సభలో శ్రీ సి. వి. కె. రావు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19 : ఇండిపెండెంట్ సభ్యులు (శ్రీ సి. వి. కె. రావు, మొదలు సాయంత్రం శాసనసభ సమావేశమై విద్యాశాఖ పద్దులపై చర్చను కొనసాగించినప్పుడు విద్యామంత్రి (ఎదురుగా అప్పుడుగా నిజి బిజిగా ఉన్నదని, నిరక్షరాస్యతను నిర్మూలించలేని, పనియాలు విద్యను పెంపొందించలేని ప్రభుత్వం పనిపాటలు ఎలా చేయగల దని అడిగారు. విద్య నిరాడ నుస్తమను విత్తము' అని భర్తృహరి చెప్పినమాట జ్ఞప్తికి తెచ్చుకోవాలంటూ మంత్రులు అయ్యారు విత్తము ఎంత విద్య చేశామనేదు చూడ వలసింది అన్నారు.

శ్రీ లాపిపోలి మిరియాల (ఇండి) విద్యాశాఖ చదువుకున్నవాళ్ళతో పోలుస్తూ, ఇది నిరుపయోగ ప్రవర్తనగా మారాలని అన్నారు. ఉపాధ్యాయుల స్వప్రయోజనాలు విద్యకు అప్పజెప్పుటం, సీటులేని యూనివర్సిటీలను ఉన్న దన్నారు. వాళ్ళని సమస్యలు లేని కుక్కలతో పోల్చి గోదావరి ఉపమిచ్చి అన్నారు. ఫీజులకి 70, 80 పాఠశాలలు గ్రామాలలో మూతపడి ఉంటాయని, 9 విద్య సంవత్సరాలు అయినా ఇంకా అధ్యక్షులుగా చేసిన తమ అనుభవమున్నదని అన్నారు.

శ్రీ బూదాన్ల నిరంజనరావు (ఇండి.) రాష్ట్రంలోని వాలుగు వేల గ్రామాలలో పాఠశాలలు లేవని అన్న సంగతి మంత్రి గమనించాలని, విద్యాశాఖ ఒక నిధిండిగా తయారైందని నిమర్శించారు. రాజధాని నగరంలోని పబ్లిక్ స్కూళ్లలోనే కనీస సౌకర్యాలు లేవన్నారు. గ్రామాల సంగతి ఏమి చెప్పవలసినదిగా అన్నారు. పంచాయితీ సమితుల నిర్వహణను నిమర్శించడంకన్న అవి వచ్చాక జరిగిన విద్యా సౌకర్యాలుకూడా ప్రశంసించ అన్నవన్నారు.

శ్రీ చిట్టూరి ప్రభాకరరావు (సి. క.) తరగతులలో నిలుపుదల రద్దు, తెలుగులో విద్యాబోధన సంస్కరణలను ప్రకటిస్తూ విద్యార్థుల విజ్ఞానాన్ని తెలుసుకునేటట్టుగా పరీక్షలు పెట్టాలని అన్నారు.

శ్రీ నరసా కోటయ్య ((వ. కాం.) చర్చను మునిస్తూ విద్యావిషయాలు పాడయిపోకుండుకు విధానాన్ని పెట్టడిస్తూ రాష్ట్రములో 20 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు పాఠశాలలు అని పిలిచే స్థితిలో ఉన్నాయా? అని అడిగారు. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రాంతీయ భాషలలో పరీక్షలు పెట్టవలసిన భాషకు తెలుగు తోడు పాండిచేరివారికి ఉద్యోగాలలో ప్రాధాన్యం ఇస్తామనే మాటలు ఏవికి విశ్వాసం కలిగిస్తాయి అని అన్నారు. పబ్లిక్ స్కూళ్లను రద్దు చేయాలని అన్నారు.

1972 మొదట్లో ఏకకాలంలో పలు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయం: ముఖ్యమంత్రులతో సమావేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : శాసనసభల పదవీకాలం పరిమితి 5 సంవత్సరాలు ముగిసిన రాష్ట్రాల లోనూ, రాష్ట్రపతి పరిపాలనలో గల రాష్ట్రాలలో కొన్నిటి లోనూ 1972 సంవత్సరారంభంలో ఏకకాలంలో ఎన్నికలు జరుగుతాయి.

ఎన్నికల సమరానికి తమ అభిప్రాయాలు తెలుపబోవటానికి ముందు కొత్త కాంగ్రెసు వారు కర్నాటక అయా రాష్ట్రాలలో ఎన్నికలు జరుపదగిన తేదీలను గురించి అయా రాష్ట్ర ముఖ్య మంత్రులతో సంప్రతింపులు జరుపుతుంది.

పరిస్థితి యీ సంవత్సరాంతంలోగా ఎన్నికలు జరిపాలని ప్రస్తుతం రాష్ట్రపతి పరిపాలనగల గుజరాత్, పశ్చిమబంగ, పంజాబు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై పట్టుపడి తున్నాయి. అయితే దీనికి సంబంధించి తమ్ము సాధ్యం కాదని ఎన్నికల సంఘం తెలిపింది.

నిన్న యిచ్చట సమావేశం జరిపిన కొత్త కాంగ్రెసు పార్లమెంటరీబోర్డువారు ఒరిస్సా, కేరళ రాష్ట్రాలలో జరిగే ఉపఎన్నికలలో అభ్యర్థుల పేర్లను ఖరారుచేసి ఆదివారాన్ని పార్టీ అధ్యక్షుడు సంజీవయ్యకు యిచ్చారు.

ఉపఎన్నికలలో పార్టీ తరఫున 11 మంది గల ఉమేదవారు శ్రీ ఆర్. సి. పిన్నా పాదు కత్వాను ఆగస్టు 21 నుండి ఒరిస్సాలో పర్యటన జరుపుతారు.

డిశంబరు ఆఖరులో తన అంతకుముందు గుజరాత్‌లో ఎన్నికలు జరుపటానికి సాధ్యం కాదని ఎన్నికల సంఘం కొంత కాలం క్రితం స్పష్టం చేసింది.

రాష్ట్రపతి పాలనలో ఉన్న పశ్చిమ బెంగాలులో ఎన్నికల విషయం, ఆ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది.

పిన్న ఇచ్చట సమావేశమైన కొత్తకాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలో 1972లో ఎన్నికల గురించి చర్చ జరిగింది.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విశ్వనాథన్ ముఖ్యమంత్రి (శ్రీ అచ్యుతమీనన్‌తో జరిపిన చర్చల గురించి సమావేశములో తెలియజేశారు. మంత్రివర్గంలో చేరవలసినదిగా కొత్తకాంగ్రెసుకు ముఖ్యమంత్రి ఆందజేసిన ఆహ్వానం గురించి తెలియజేశారు. అయితే ఈ వేళలో ఢిల్లీ వస్తున్న శ్రీ విశ్వనాథన్ నుండి సమగ్రంగా అన్ని విషయాలు తెలుసుకొనాలని నిర్ణయించారు.

వార్తాపత్రికలపై 8% వాటాలు ఉద్యోగులకు కేటాయింపు

కేంద్రంచే కొత్త పథకం యిదా బిల్లు తయారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : వార్తాపత్రికలలో యాజమాన్యాధికారం వికేంద్రీకరణ చేయుటానికై వార్తాపత్రికలలోని పెట్టుబడి మొత్తములో యాజమానులకు 20 శాతం కంటే మించి వాటాలు లేకుండా చేయగల ముసాయిదా బిల్లును కేంద్ర కంపెనీ వ్యవహారాల శాఖ రూపొందించిందని తెలుస్తున్నదట.

మిగిలిన వాటాలను జర్నలిస్టులకు, జర్నలిస్టులుకాని ఉద్యోగులకు పంచుతారు.

ఈ చట్టం నుండి సంస్థలు, సహకార సంఘాలు ప్రచురించే పత్రికలను, 50 వేల ప్రతులకు తక్కువ ప్రతులు అచ్చయ్యే పత్రికలను, గుర్తింపబడిన రాజకీయ

అంతర్జాతీయ సహాయక బృందం

బంగ్లాదేశ్ నుంచి గెంటివేత : పాక్ అధికారుల చర్య

కలకత్తా, ఆగస్టు 19 : అంతర్జాతీయ ఆకలి శాంతి బృందం మొత్తం బంగ్లాదేశ్‌లోని శరణార్థులకు మందులు, వస్త్రాలు మొదలైన వస్తువులను తీసుకుని జెస్సోర్ జిల్లాలోని బెనాపోల్‌కు వెళ్లింది.

కాని అక్కడి పాక్ సైనిక అధికారులు ఈ బృందాన్ని రానివ్వకుండా పెట్రోల్‌పట్టి భారత్‌లోకి తిరిగి పంపివేశారు.

ఈ శాంతి బృందంలో ఆరుగురు బ్రిటిష్ పౌరులు ఇద్దరు స్త్రీలు, ఇద్దరు అమెరికన్లు వున్నారు. వీరు తీసుకుని వెళ్లిన సామగ్రిని పాక్ అధికారులు స్వాధీనపరచుకున్నారు.

కర్నూలు జిల్లాలో అవసర వస్తువుల ధర పెరుగుదల

ప్రజల ఆందోళన: చౌక దుకాణాల ప్రారంభం: చోళ్ళ విక్రయానికి అభ్యర్థన

(స్వకీయ విశేషం)

కర్నూలు, ఆగస్టు 19 : అనావృష్టివల్ల కర్నూలుజిల్లాలోని ప్రజలు నిరుత్సాహపడుతున్నారు. ఎర్నాలు కురియడంలేదు. నిత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇందువల్ల ప్రత్యేకించి వ్యవసాయదారులు మరింత యిబ్బందులకు గురవుతున్నారు. కొందరు వ్యవసాయదారులు మామూలు పరిస్థితులు ఉన్నప్పుడు పశుగ్రాసం విక్రయించారు. వానలుపడి పచ్చిక పట్టక పోవడంవల్ల యిప్పుడు వారు పశ్చాత్తాపపడ్తున్నారు. బండి 40 రూపాయిలకు అమ్మిన పశుగ్రాసం ప్రస్తుతం రెట్టింపు ధరపలుకుతున్నది. ఇంత ధర పెట్టి పశుగ్రాసం కొనేదు చేయలేని పాల అమ్మకందారులు తమ పాడి పశువులను విక్రయిస్తున్నారు. ప్రయివేటు పాల అమ్మకందారులు లీటరు రు. 1—50కి పోస్తున్నారు. కో—ఆపరేటివ్ పాల సప్లయి సంఘం వారు యింకా ధర పెంచేయోచన చేస్తున్నట్టు లేదు. కడపజిల్లా మైదుకూరు మండి పాలు తెప్పించడానికి ఏర్పాటులు చేస్తున్నారు. ముందునా డబ్బు చెల్లించిన వారికే ప్రస్తుతం పాలసరఫరా చేస్తున్నారు.

జనసామాన్యం ఉపయోగించే చోళ్లు కిలో రు. 1—50 లకు విక్రయిస్తున్నారు.

ఆదోనిలో ఆరు చౌక దుకాణాలు, పత్తికొండలో ఎనిమిది చౌక దుకాణాలు, కర్నూలు పట్టణంలో 10 చౌక దుకాణాలు ప్రారంభించామని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ పి. ఎస్. కమలనాథన్ చెప్పారు. చౌక దుకాణాల ద్వారా చోళ్లు విక్రయించడానికి అధికారులు ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

గత నెల కిలో రు. 1—05 పైసలు అమ్మిన బియ్యం రు. 1—25 నుండి రు. 1—40 లకు అమ్ముతున్నారు. పప్పులు, మిరపకాయలు, వేరుసెనగ నూనె, ధరలు కూడా గతనెలకన్నా పెరిగాయి. పెరుగుతున్న యీ ధరలవల్ల రెండు పూటల సుష్టుగా భోజనం చేసే అవకాశం చాలా మందికి లేకుండా పోతుందని భావిస్తున్నారు. అధికారులు ధరలను అదుపులో ఉంచవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

—:o:—

బాహిన్‌కు సమితి సభత్వం

భద్రతామండలి అధ్యక్షుడు అ[illegible]

న్యూయార్క్, ఆగస్టు 19 : ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం కోరుతూ కొత్తగా స్వాతంత్ర్యం పొందిన బాహిన్ దరఖాస్తు పెట్టుకున్నది.

ఈ దరఖాస్తును నిన్న భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. భద్రతామండలి నిర్ణయాన్ని సమితి సర్వ ప్రతినిధి సభ పెస్టెంబరు 21 న జేదీన ధ్రువీకరించవలసివుంది. బాహిన్ గత ఆదివారంనాడు స్వాతంత్ర్యం ప్రకటించుకున్నది. ఇది బ్రిటిష్ వలసగా వుండేది.

విద్యుత్ సౌకర్యంగల ప్రతి గ్రామం[illegible]ను వ్యవసాయ పనులకు సప్లై

శాసన సభ[illegible]ంతి శ్రీ కృష్ణమూర్తి నాయుడు సమాధానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 : మొన్న శాసన సభలో శ్రీ సి. జంగారెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు సమాధానం చెప్పుతూ ప్రవేశపెడిన ఉత్తరువుల సమీక్షించి విద్యుత్ సౌకర్యం గల ప్రతిగ్రామంలోను, వ్యవసాయ పనులకు, విద్యుత్ కనెక్షన్లు యివలసినదిగా విద్యుచ్ఛక్తిబోర్డు ఉత్తర్వులను జారీ చేసిందని, అవసరమైన ధరావతు ముందుగా చెల్లించి, రెండు స్థంభాలకు గల మధ్యదూరంలో అంటు బాటులో బావులు ఉండి, ప్రస్తుతం కల ట్రాన్స్‌ఫార్మర్లు మార్చనక్కరలేని పరిస్థితులలో కనెక్షన్లు ఈయబడతాయని అన్నారు.

తెలంగాణాలో ప్రత్యేక అభివృద్ధి పథకం క్రింద చేపట్టిన గ్రామాలలో పని నిరాటంకంగా కొనసాగుతుందని, కొత్తకనెక్షన్లు ఇచ్చుటకు ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమయితే ఏర్పాటు చేయగలమని, అయితే బావులు దగ్గరగా ఉండి, ధరావతు ముందుగా చెల్లించాలని మంత్రి అన్నారు.

మామూలు కార్యక్రమం క్రింద కొన్ని గ్రామాలలో ఏర్పాటు చేయడం, ప్రత్యేక అభివృద్ధి పథకం క్రింద మరి కొన్ని గ్రామాలలో ఏర్పాటు పక్షపాతం చూపించినట్లు అవుతుందని ఒక సభ్యుడు అనగా, బోర్డు వారి అనుభవాల దృష్ట్యా, కొత్తగా కనెక్షన్లు ఇచ్చినప్పుడల్లా, ఎక్కువ నష్టం కలగడం లోడ్ ఎక్కువ అవడం సంభవిస్తూందని, రైతులు అనవసరంగా వారి మోటార్లశక్తిని పెంచవలసిన అవసరం లేదని మంత్రి అన్నారు.

భారత్‌లో రాకెట్లు, కొత్తరకం యుద్ధ విమానాలు తయారీ

రక్షణ సామగ్రుల ఉత్పత్తిపై మంత్రి వెల్లడి

కలకత్తా, ఆగస్టు 19 : రక్షణ సామగ్రుల ఉత్పత్తి కేంద్రాల నుంచి కొన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉగ్రవాదులను అందాయన్న మాటను రక్షణ సామగ్రుల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నిన్న ఖండించారు.

కాన్పూరు ఫ్యాక్టరీలో తిరస్కరించబడిన ఒక విడిభాగాన్ని ఏవిధంగా దొంగతనంగా తీసుకుపోయిన సందర్భం మినహా మరే ఫ్యాక్టరీనుంచి రక్షణ సామగ్రులు పోలేదని కూడా శ్రీ శుక్లా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూఅన్నారు.

ఉగ్రవాదులు కొన్ని ఆయుధాలను వాటి యజమానుల నుంచి బలవంతంగా లాగికొని పోయి ఉండవచ్చునని కూడా ఆయన అన్నారు.

భారతదేశం తాను దిగుమతి చేసుకుంటున్న ఆయుధాలకు డబ్బు చెల్లిస్తున్నదని, ఏ దేశం నుంచి సహాయంగా తీసుకోనడం లేదని శ్రీ శుక్లా తెల్పారు.

ఇటీవల భారత—సోవియెట్ దేశాలు కుదుర్చుకున్న సంధిలో ఆయుధాల ప్రసక్తి ఏమైనా ఉన్నదా అని ప్రశ్నించగా, ఆయుధాల సరఫరా ప్రసక్తి ఎంత మాత్రం లేదని మంత్రి ప్రత్యుత్తరమిచ్చారు. ఆయుధాల ఉత్పత్తిలో భారతదేశం ఇదివరకే మిత్ర రాజ్యాల నుంచి సాంకేతిక సహకారం పొందుతున్నదన్నారు.

భారతదేశం తయారు చేసిన కొన్ని రకాల ఆయుధాలు ప్రపంచంలో అత్యుత్తమమైనవిగా పరిగణించబడుతున్నాయని మంత్రి చెపారు.

పాకిస్తాన్‌కు అమెరికా, చైనాలు ఆయుధాలు సరఫరా చేస్తూండటం దృష్ట్యా భారతదేశం ఆయుధాల ఉత్పత్తికి ప్రత్యేక సర్వే[illegible] తీసుకుంటున్నదా ? అని ప్రశ్నించగా, పాకిస్తాన్‌తో పోటీ పడటం భారతదేశం ఉద్దేశ్యం కాకపోయినా తన భద్రత ఏర్పాట్లకు అవసరమైన ఆయుధాల ఉత్పత్తి మరుపాయాయ వృద్ధి చేసుకుంటున్నదని మంత్రి సమాధానం చెప్పారు.

భారతదేశం తయారు చేస్తున్న మిగ్—21 విమానాలు, మిరేజ్ విమానాలు సహా పాకిస్తాన్ వద్ద గల ఏ రకం విమానాలనైనా ఎదుర్కొన గలవని శ్రీ సేథీ ఒక విలేఖరికి తెల్పారు.

ముందునా వెల్లి దెబ్బతీసే రకం విమానాలను రాకెట్లను కూడా భారత దేశం తయారు చేస్తున్నదని ఆయన వివరించారు.

—:o:—

ఖమ్మం జిల్లాలో తీవ్ర బుణాలు

కలెక్టరుచే సమీక్షా

ఖమ్మం, ఆగస్టు 19 : వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున జిల్లాలో సహాయ కార్యక్రమాలు ప్రారంభించడానికి ప్రభుత్వంవారు మంజూరు చేసిన ఎనిమిది లక్షల రూపాయల వంపిణీ కోసం పంచాయితీ సమితి అభ్యర్థుల శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఆర్. డి. వోలు తహసిల్దారులు, బి. డి. వోలు సమావేశాన్ని జిల్లా కలెక్టరు ఏర్పాటు చేశారు.

తక్కావీ బుణాలకు కేటాయించినమూడు లక్షల రూపాయలలోను జిల్లా కలెక్టరుఖమ్మం, మధిర, కొత్తగూడెం, ఎర్లాయిడు, బూర్గంపాడు తాలూకాలకు రు 27500 లు కేటాయించారు. రు. 52500 లు కలెక్టరుతో రిజర్వు కింద ఉంచారు. రైతుకు రు 200 ల తక్కావీ బుణంగా యిస్తారు.

బుణాలు ఎవరికి పంజూరు చేయాలి అని నిర్ణయించడానికి ప్రతితాలూకాకు ఆర్. డి. ఒ.లు అధ్యక్షులుగా ఒక సంఘం ఏర్పాటు అవుతుంది.

ప్రతి పంచాయితీలోను అయిదు వేల రూపాయలకు మించని సహాయ కార్యక్రమాలు ప్రారంభించవలసిందిగా గ్రామ పంచాయితీలను జిల్లాకలెక్టరు ఆదేశించారు. కూలీలకు పని కల్పించే విధంగా ఆ పనులు ఉండాలన్నారు

—:o:—

దెబ్బ[illegible]ట సర్దు[illegible]టు చేయబోయిన వ్యక్తి దుర్మరణం

(స్వకీయ విశేషం)

గుడివాడ, ఆగస్టు 19 : గుడివాడలోని 1వ వార్డుకు చెందిన శ్రీ అబ్దుల్ సత్తార్ అన్న అతను గతరాత్రి జరిగిన తగాదాలో దెబ్బల వలన మరణించాడు.

పోలీసువారి కథనం ప్రకారం అబ్దుల్ సత్తార్ అల్లుడు అబ్దుల్ హమీద్ అనే అతను మరొకరికి 50 పైసలు బాకీపడి ఉండగా, ఆ బాకీ పెట్టిన వ్యక్తి, అతని సోదరులు వచ్చి తగాదాపడి హమీదును కొడుతూ ఉండగా హమీదు పెట్టిన కేకకు అతని మామ సత్తార్ ఇంట్లో నుంచివచ్చి తగాదాను సర్దబోయాడట. ఆ కొట్లాట సందర్భంలో దెబ్బతగిలిన వెంటనే పడిపోయి, సత్తార్ మరణించాడు.

సాయుధ పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ వి. వి. సింగరాజు సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ పి. వి. రంగారావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కొండచరియ కూలి 600 ఇళ్ళు ధ్వంసం

జమ్ము, ఆగస్టు 19 ఇక్కడకు 160 మైళ్ళ దూరంలో ఉన్న నజాట్ అనే గ్రామం వద్ద కొండచరియ కూలి 600 ఇళ్ళు నేలమట్టమైనవి.

ఈ సంఘటనలో ప్రాణనష్టం సంభవించలేదు. ఈ ప్రాంతంలో గతవారం రోజులుగా భారీ వర్షాలు కురిసినవి. గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

150 మంది పాక్ సైనికుల వధ

ముజిబ్‌నగర్, ఆగస్టు 19 : ఢాకా నగరం, దాని శివార్లలో ఇప్పటికీ పాక్షికంగా బ్లాకవుంట్ కొనసాగుతున్నది.

ఢాకాలోని ప్రధాన విద్యుత్ ప్రసార కేంద్రాలు ధ్వంసమైనవి. విమానాశ్రయ దళాలు వీటిని ధ్వంసం చేశాయి.

ఢాకాలో గెరిల్లా దళాలు ప్రతిరాత్రిదాడులు జరుపుతూనే వున్నవి.

విమానాశ్రయ దళాలు ఎదుర్కొనడానికి నగరంలో రాత్రి వేళ రక్షకార్థ దళాలు గస్తీ చర్యలు జరుపుతున్నవి.

1952 గనుల చట్టము

మొదటి మరియు రెండవ తరగతులకు పరీక్ష

మెటలిఫరస్ మైన్స్ మేనేజర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ (అన్-రెస్ట్రిక్టెడ్ క్లాసు) 1961 మెటలిఫరస్ మైన్స్ రెగులేషన్స్ (పకారం)

మెటలిఫరస్ మైన్స్ మేనేజర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ— అన్ రెస్ట్రిక్టెడ్ క్లాసు— మొదటి మరియు రెండవ తరగతి పరీక్షలు 1971 నవంబరు 22, 23, 24, 25 మరియు 26 తేదీలలో (దినము ఒకటికి ఒక నబ్బక్క వంతున) ధనబాద్ మరియు హైదరాబాద్‌నందు నడుపబడును. (ఈ పరీక్షలు జరుపబడు సరైన స్థలములు అభ్యర్థులకు యివ్వబడు అధికార పత్రములద్వారా త్వరలోనే తెలియజేయబడును.) మొదటి తరగతి పరీక్షకు ఫీజు రు. 50 (యాభై రూపాయలు మాత్రం. మరియు రెండవ తరగతి పరీక్షకు ఫీజు రు 30 (ముప్పది రూపాయలు మాత్రము)

1961 మెటలిఫరస్ మైన్సు రెగులేషన్సు (పకారము 16వ రెగ్యులేషన్ మరియు యిందుకు సంబంధించిన బై—లాలయందు విధింపబడిన (పకారము గనులయందు (ప్రత్యక్ష శిక్షణ పొందినవారు లేక సక్రమమైన ఫస్ట్ యియిడ్ సర్టిఫికేటు మైనింగ్ మేట్సు సర్టిఫికేటు, మరియు గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికేటు లేక్టర్టివారు దరఖాస్తు చేయ నవసరంలేదు. గ్యాస్ టెస్టింగ్ మరియు ఫస్ట్‌యియిడ్ సర్టిఫికేట్ల కాలపరిమితి వ్యవధి పరీక్ష లేదీలకు ముందుగా తీరిపోకూడదు. అభ్యర్థుల ప్రాక్టికల్ అనుభవము తేది 22 అక్టోబరు 1971 వరకు మాత్రమే ఆమోదింపబడును.

ఈసందర్భమున గజిట్ ఆఫ్ ఇండియా పార్టు III సెక్షన్ 4 తేదీ 9 మే 1970 నందు (పకటింపబడిన నం: బారు మెట్ 4030 70 తేది 23 ఏప్రిల్ 1970 గల నోటిఫికేషన్ చూడగోరదమైనది. 1961 మెటలిఫరస్ మైన్స్ రెగ్యులేషన్స్ నందలి 16 (1) రెగ్యులేషన్ నందున్న నిబంధన (పకారము కేంద్ర (ప్రభుత్వమూ వారిచే ఆమోదింపబడిన మైనింగ్ ఇంజనీరింగ్ డిగ్రీ లేక డిప్లొమా పొంది యుండా సెకండ్ క్లాస్ మేనేజర్స్ సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ అభ్యర్థులు రెండు సబ్జక్టులు మాత్రమే కూర్చొనవలసి యుండును. అనగా 1 మైనింగ్ అండ్ సర్వేయింగ్, మరియు (2) మైన్ మేనేజమెంట్ లెజిస్లేషన్ మరియు జనరల్ నోలెడ్జ్. ఇట్టివారు యిరువు సబ్జక్టులకు కూర్చొన వక్కరలేకుండా మినహాయింపబడెదరు. అయితే వారు కరుకోవ్వ యిదల పరీక్షలకు కూడా కూర్చొనివ్వబడెదరు. ఇట్టి అభ్యర్థులు తమ డిప్లొమా లేక డిగ్రీ సర్టిఫికేట్ తమ దరఖాస్తు వెంట జతపర్చి పంపుచూ, సదరు దరఖాస్తులందు వారు యీ మినహాయింపును ఉపయోగించుకొనదలచినదియు లేనిదియు స్పష్టముగా తెలియజేయవలెను.

అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రమును అనగా ధనబాద్ లేక హైదరాబాద్ అను విషయమును తమ దరఖాస్తులందు తెలియజేయవలెను.

పరీక్షలను గురించిన వివరములు, మరియు ఇందును సంబంధించిన నిర్ణీత దరఖాస్తు ఫారములు పొందగోరువారు, చీఫ్ మైన్స్, బార్డు లేక (మెటలిఫరస్) మైనింగ్ ఎగ్జామినేషన్స్ అండ్ డి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ధనబాద్, తూర్పు రైల్వేవారి ఆఫీసునుండి పొందవచ్చును దరఖాస్తులను నిర్ణీత ఫారమునందు అన్ని విధముల భర్తీచేసి, పై ఆఫీసునకు తేదీ 22 సెప్టెంబరు 1971 నాటికి లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను

అసంపూర్తిగానున్న దరఖాస్తు లేక నిర్ణీత గడువు తేదీదాటి దరఖాస్తు దరఖాస్తు అభ్యర్థి యెరుకలేకనే నిరాకరింపబడును. dapp 691(13)/71

భీమవరం - పాలకొల్లు రాత్రి బస్సు సర్వీసు

ఆర్.టి.సి.యోచన: డివిజనల్ కంట్రోలర్ వివరణ

ఏలూరు, ఆగస్టు 19: మొన్నసాయంత్రం స్థానిక ఆర్. టి. సి. డిపోలో డిపో మేనేజరు నూతన కార్యాలయానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ప్రారంభోత్సవం చేశారు. తాసిన సభ్యులు శ్రీ మాలే వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

డివిజనల్ కంట్రోలర్ శ్రీ పి. లాల్ కృష్ణారావు తమ స్వాగతవచనాలలో ఏలూరు డిపోలో సుమారు 2200 మంది పనివారు 6 గజిటెడ్ స్థాయి అధికారులు ఉన్నారని తెలుపుతూ, భీమవరం నుండి పాలకొల్లుకు రాత్రి బస్సు సర్వీసు నడపాలన్న ఆలోచన ఉన్నదని చెప్పడించారు.

కలక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ మాట్లాడుతూ ప్రయాణీకుల బస్సులను నిర్వహించడంలో ఎన్నో ఇబ్బందులుంటాయని అన్నారు.

డిపో మేనేజరు శ్రీ ఆర్. రామారావు ప్రసంగిస్తూ, గోదావరి తీర ప్రాంతాలలోని డిపోలన్నిటిలోకి ఏలూరు డిపో పెద్దదిని గత సంవత్సరం దీని ఆదాయము 7.86 లక్షలు, ఖర్చు రు. 4.16 లక్షలు మాత్రమేనని అన్నారు. బస్సుస్థాండులో క్రొత్తగా బస్సుల రాకపోకలు తెలిపే ప్రకటన సౌకర్యము ప్రైవేటు పెట్టినట్లు వారు తెలిపారు.

డివిజనల్ కంట్రోలరు రామకృష్ణారావు డిపో మేనేజరులను అందరిని పరిచయం గావించారు.

మాలే వెంకట నారాయణ పైఠారాబాదు శీలక్సు సర్వీసు ఆవశ్యకతను వివరించారు. అధిక లాభాలు సంపాదించే డిపోల మేనేజర్లకు పారితోషిక ప్రదానం వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

శ్రీ ఆర్. రామారావు వందన సమర్పణ చేశారు. రోడ్డు రవాణాధికారి శ్రీ జె. సుందరరావు ఆర్. టి. వి. పనారు కార్యదర్శి శ్రీ జి. కె. రావు అధికారులు పాల్గొన్నారు.

కొలువ చివరి రైతుల ఇక్కట్లు

తాళ్ళరేవు సంఘటన వివరణ

కాకినాడ, ఆగస్టు 19 : తూర్పు గోదావరి జిల్లా అభివృద్ధి మండలి తాళ్లరేవు వద్ద సమావేశమయింది. సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వీరయ్య చౌదరి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాలువ చివరి భూముల రైతులు ఎదుర్కొంటున్న యిబ్బందులను వివరించారు. కాలువ వెనుక (ప్రాంతంలో రైతులు కాలువలకు గండ్లు పెట్టడం వల్ల కలుగుతున్న యిబ్బందులను వివరించారు. బియ్యం ధరలు పెరిగినందువల్ల చౌక దుకాణాలు (ప్రారంభించాలని కోరారు. తెగుళ్ళ నివారణ మందులు కొనుగోలుకు రైతులకు సబ్సిడీ యివ్వాలన్నారు. రైతుల నుండి పాలు కొనుగోలు చేసే ఏర్పాటు చేయాలన్నారు. కాలువ గండ్లు మరమ్మతు చేయించడానికి (ప్రత్యేక సిబ్బందిని పంపుతామని జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య వాగ్దానం చేశారు.

కాలువ గండి పడి వ్యక్తి మృతి

(స్వకీయ విశేషం)

నూజివీడు, ఆగస్టు 19 : నూజివీడులోని 1వ వార్డుకు చెందిన శ్రీ అబ్దుల్ సత్తార్ అన్న అతను గతరాత్రి జరిగిన తగాదాలో దెబ్బల వలన మరణించాడు.

పోలీసువారి కథనం ప్రకారం అబ్దుల్ సత్తార్ అల్లుడు అబ్దుల్ హమీద్ అనే అతను మరొకరికి 50 పైసలు బాకీపడి ఉండగా, ఆ బాకీ పెట్టిన వ్యక్తి, అతని సోదరులు వచ్చి తగాదాపడి హమీదును కొడుతూ ఉండగా హమీదు పెట్టిన కేకకు అతని మామ సత్తార్ ఇంట్లో నుంచివచ్చి తగాదాను సర్దబోయాడట. ఆ కొట్లాట సందర్భంలో దెబ్బతగిలిన వెంటనే పడిపోయి, సత్తార్ మరణించాడు.

సాయుధ పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ వి. వి. సింగరాజు సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ పి. వి. రంగారావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

హెడ్ ఆఫీసు:
10 బ్రాబోర్న్ రోడ్, కలకత్తా 1.

తేదీ 1970 డిసెంబరు 31 నాటి

స్థితిని తెలుపు స్టేటుమెంటు

	అప్పులు	రూ.
మూలధనము : చెల్లింపబడినది		2,80,00,000
రిజర్వు ఫండు		4,79,10,000
డిపాజిట్లు		2,95,80,58,892
బ్యాంకులకు, కరస్పాండెంట్లకు చెల్లించవలసినది		21,11,47,116
చెల్లించవలసిన బిల్లులు		7,60,12,420
వసూలు కావలసిన బిల్లులు		34,18,73,143
[illegible]ంచి సర్దుబాట్లు వగైరా		10,69,28,107
కస్టమర్ల కొఱకై బంగీకారములు		30,17,45,909
లాభ-నష్టముల లెఖ 1970 కి లాభము	1,42,02,974	
తగ్గింపు: రిజర్వు ఫండు నకు కట్టినది, సిబ్బంది బోనస్ కలిసి	94,92,053	
కేంద్ర ప్రభుత్వమునకు మార్చవలసియున్న సిల్వ	[illegible]	
		4,07,63,00,508

అస్తులు	
చేతిలోను, బ్యాంకులందు గల రొఖం	33,12,25,968
కాల్ మరియు షార్ట్ నోటీసు సొమ్ము	1,62,64,000
ప్రభుత్వ మరియు ఇతర సెక్యూరిటీలు, షేర్లు, డిబెంచర్లు వగైరాలయందు పెట్టుబడులు	83,65,58,068
బుణములు, అడ్వాన్సులు, కొన్న బిల్లుల, డిస్కౌంట్ చేసిన బిల్లు	2,17,14,67,526
వసూలు కావలసిన బిల్లులు	34,18,73,143
అంగీకారంమీద భాగస్వాముల బాధ్యతలు	30,17,45,909
ఆవరణలు	2.41,24,237
ఫర్నిచరు మరియు ఫిక్చర్లు	2,69,66,313
ఇతర అస్తులు వగైరా	2,61,61,344
	4,07,63,86,508

ప్రజా

అధికోత్పత్తికి రైతుసంపత్తికి సుఫల ఎరువులు

వర్షాధారపు పత్తి

ఎకరానికి
* విత్తుటకు ముందు సుఫల 15:15:15 125 కి.గ్రా.
* నెల తరువాత యూరియా 15 కి.గ్రా.

తోటసాగు పత్తి

ఎకరానికి
* విత్తుటకు ముందు- సుఫల 15:15:15 175 కి.గ్రా.
* నెల తరువాత యూరియా 30 కి.గ్రా.
* పూత సమయంలో యూరియా 30 కి.గ్రా.

అన్ని రకముల పత్తికి, హైబ్రిడ్-(4) పత్తికి సుఫల సంకీర్ణ రసాయన ఎరువుల సుపయోగించి శ్రేష్టమైన పత్తితో బాటు అధిక దిగుబడిని కూడ సాధించండి.

పత్తి పైరుకు సుఫల సంకీర్ణ రసాయన ఎరువుల ద్వారా అవసరమైన ముఖ్య పోషక పదార్థములు, మరియు ఉపపోషక పదార్థములు కూడ సక్రమముగా సమపాళ్ళలో అందించవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌లో సుఫలను విరివిగా వాడుతున్న రైతు సోదరుల అభిప్రాయం కూడా ఇదే.

ఉచిత సూసార పరీక్షకు వ్యవసాయ విషయాల సలహాలకు ప్రాంతీయ ఆఫీసు—
ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
ట్రాంబే యూనిట్ కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ
ఏరియా ఆఫీసు: 5-10-178 వకీ మైదాన్ రోడ్, హైద్రాబాద్-4.

సుఫలా
15:15:15 (సులాబి)
18:18:9 (పసుపు)
20:20:2 (బంగారు) రంగులలో

PRABHA 203/71 TE.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226



గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. శ్రావణ బ. అమావాస్య 1971వ సం. ఆగస్టు 20, శుక్రవారం శుక్ర: అమావాస్య: రా. 4.23, ఆశ్లేష: ల. 8.56, వర్జ్యం: ఉ. 8.48 మొదలు 10.32 వరకు,

1971వ సం. ఆగస్టు 21, శనివారం శుభ: ఉ. పాడ్యమి: 24.00; శుభ: ల. 11.18. వర్జ్య: ఉ. 10.07 మొదలు 11.53 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని మొనరించిన
పనికము యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నది సేయకునికి
సదాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. శ్రావణ బ. అమావాస్య శుక్రవారం

ప్రజలు : విద్యలు

—:o:—

రాష్ట్ర శాసనసభలోను, శాసన పరిషత్తులోను గూడా విద్యావిధాన వ్యవహారాలను గురించిన చర్చలు జరిగాయి. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన విద్యా విషయంలో కొన్ని మార్పులను గురించి విమర్శలు జరిగాయి. మెచ్చుకోవడము కన్పించింది. విద్యామంత్రి ఆ విమర్శలకు చాలా సవిస్తరంగా సమాధానం ఇచ్చారు. కాని కొన్ని విషయాలు సరిగ్గా సమాధానపడినట్లు కన్పించడంలేదు. తెలుగు బోధనాభాషగా కలవాళ్ళు, ఇంగ్లీషుబోధనా భాషగా కలవాళ్ళు అన్నదే విద్యార్థులలోను, ఆ తరువాత జీవితంలోనూ వస్తూ ఉన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాఠ్యపుస్తకాలు ఇంగ్లీషు బోధనాభాషగా ఉండాలని పెట్టిన హద్దులనే ఈ విషయం ద్యోతకం అవుతున్నది. అనగా విద్యాబోధన విషయంలో వచ్చిన వివాదం ఏది ఉన్నదో అది ఇంకా పరిష్కారం కాక, ఇంకా అట్లాగే మిగిలి ఉంది.

అంతేగాక ఇచ్చట ఇంకో విషయాన్ని స్పష్టంగా గమనించవలసి ఉంది. దేశంలో "లింక్" భాష అన్నది స్పష్టంగా నిర్ణయం కాంతవరకు ఏ చదువు గాని ఇంగ్లీషుకు వదిలి లాభంలేదు. తెలుగు ఉన్నతవిద్య అభ్యసించి పరీక్షలు ఇచ్చినవారికి ప్రభుత్వ విద్యాశాఖ ఉద్యోగాలు ఉంటాయని హామీ చాలదు. పైగా అటువంటి హామీ విపరీతార్థ ద్యోతకం గాను, విచక్షణ చూపిస్తున్నది గాను పరిణమించవచ్చు. అంతేగాక ఈ పద్ధతి ఆలోచన విద్యార్థులను, విద్యార్థిసోదరులను ఉత్సాహశక్తిని గాక, బాధ్యతను పెంచుతుంది. విద్య అన్నది విద్యార్థికి రెక్కలు ఇచ్చే దిగా ఉండాలి గాని, తెలుగుదేశం నాలుగు ఎల్లల్లోనే నీవి స్థిరోభవ అన్నట్టుగా ఉంటే, అది జడిమను పెంచుతుంది. ఈ విషయాన్ని గ్రహించనివారు, విద్యాబోధనా పద్ధతిలో తెస్తున్న మార్పులలోని పరిణామాలు ఎట్లా ఉండేది అర్థంకాదు. అందువల్ల ఏ సందర్భంగా నైనా — సమదేశం "లింక్" భాషను గమనించకుండా, వీటి పరిణామాలను దిగి అది అధోగతికి దారితీస్తుంది. విద్యకు సంబంధించిన అంతంత మాత్రంగా ఉన్న ప్రయోజనాలు ఇంకా తగ్గిపోతాయి.

కొఠారి కమిషన్ వారు చెప్పినట్టు చేస్తున్నాము కదా అన్నవాదం కూడా ప్రకటన శుద్ధి గోపరించడం లేదు. కొఠారి కమిషన్ వివేదిక ఒక లక్ష విషయ లు చెప్పబడి, అ అన్ని విషయాలకు సమాధానము, సమస్యలు కుదర్చబడి ఉంది. అని అన్నీ ఇరిగినట్లు, అదుగోని అంశాలకు ప్రకరణ శుద్ధి ఏర్పడుతుంది. లేదో, అది నాకు రాదు అన్నంలాగా తయారై అర్థాంతకు వారితీస్తుంది.

తెలుగు విద్యాబోధనను సాగింపచేయడంలో అనేకమైన వీళ్ళు ఉన్నాయి. నిజమే. చదువులు మాతృభాషలో చెప్పినట్లు అవుతుంది. లోందరగా పిల్లలకు చదువు తేలికగా వికసిస్తాయి. ధారణకు గుంచి అవకాశం ఏర్పడుతుంది. ఇన్ని నిజమే. కాని అధునాతనమైన విద్యల బోధించడం దగ్గర వచ్చే చిక్కులను గమనించనట్లుగా ముందు ముందు చాలా ఇబ్బందులు కలగకమ్ము. ఏ శాస్త్రంలోనూ తెలుగులో రిఫరెన్సు గ్రంథాలు లేవు. వానిని తర్జుమా చేయాలి, అందివ్వాలి. మరి అన్ని శాస్త్రాలలో అని గ్రంథాలు తర్జుమా చేయడం ఒక్కక్షణంలో సాధ్యంకాదు కదా! మరి ఇంతవరకు అందుకు ప్రణిక అన్నదే పరిస్థితి లేదు. ఒకవేళ ఉన్నా అధునాతన శాస్త్రాలను అధ్యయనం చేయటంతటి భాషమీద అధికారం ఉన్నవారు ఎంత మంది ఉన్నారు! మరి ఆ శాస్త్రాలు నేర్పటికి అప్పుడు క్షణ క్షణ వర్ధిల్లుతూ అభివృద్ధి చెందుతున్నాయి. మరి ఆ విజ్ఞానపరమైన విద్యలకు అప్పుడు సమాధానం అవుతుందా? ఆ అనువాదాలకు ఇప్పుడు సమాధానంగా భావించాలి అంటారా? పాఠ్యపుస్తకాలు అచ్చువేసి అందించడం దగ్గరే రాష్ట్రం నాశనం అవుతుపడుతుంటుంది కన్పిస్తున్నది. అందువల్ల తెలుగును బోధనా భాషగా సప్పుడు, ఉన్నత విద్యలు కూడా అందులోనే జరగాలనుకున్నప్పుడు విద్యార్థులు విరవశంలోపడి పోకుండా ఉండాలంటే ప్రభుత్వం ఇన్ని బాధ్యతలను నిర్వహించవలసిన అవసరం కన్పిస్తున్నది.

అంతేగాక అఖండ జాతీయ స్రోతస్సిని నడిపే ఏ భాషకారు ప్రభుత్వకారణం చెందకుండా చూచుకోవలసి ఉంది. ఇప్పుడు బోధనా పద్ధతి అన్న తెలుగు విద్యార్థికి అటువంటి ప్రమాదం సంభవించకుండా కూడా చూచుకోవలసి ఉంది. ప్రభుత్వం సర్వజనుల శ్రేయస్సుకోసమేనని విశ్వసనులూ చేస్తున్నదని అంగీకరించినా, దీని గురించిన అనుమానా ఉన్నవారు తత్సంబంధనకు కూడా జరగాలి. ఇచ్చట బి. ఏ. ఎస్. లు బి. పి. ఎస్. లే ప్రధానం కాదు. అటువంటి ఉద్యోగాలు ఇంకో అడ్డు ఉండవచ్చు. అన్న విద్యార్థులలో ఉత్సాహశక్తిని దీప్తిని జీవితంలో వికాసం అయ్యేలా చేస్తున్నాము, జీవితాన్ని గురించిన దైన్య స్థితివి తొగబెట్టేందుకు ఏ పద్ధతిలో ఏ విధంగా విద్యా సంగం కొనసాగించపబడేలో ఉత్కర్ష కలుగుతుంది— ఈ మొదలైన విధంగా కూడా ఆలోచించవలసి ఉంది. అంతేగాని ఈ ఒక్క దెబ్బతో తెలుగు భాషను, తెలుగు విద్యార్థిని ఉద్ధరించి వేస్తున్నామనుకుంటే మాత్రం అది అసంగతంగా పరిణమిస్తుంది.

—:o:—

హైదరాబాదులో హైడ్రోజన్ ఆక్సిజన్ గ్యాస్ ఫ్యాక్టరీ

హైదరాబాదు, ఆగస్టు 19 : హైదరాబాదులో హైడ్రోజన్, ఆక్సిజన్ గ్యాస్ తయారు చేయడానికి వాయువు గ్యాస్ ఇండస్ట్రీస్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ పేర శ్రీ ఇతల్‌హుస్సేన్ అనే వారికి కేంద్రప్రభుత్వంవారు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సుపై ప్రాథమిక ఉత్తర్వును మంజూరు చేశారు. ఈ ఫ్యాక్టరీకి పెట్టుబడి రు. 15 లక్షలు కాగలదని, 21 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

దేశంలో మందులపై తలసరి వ్యయం 4 రూపాయలు మాత్రమే

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : మందులపై భారత దేశంలో తలసరి ఖర్చు నలభై తక్కువ. సాధారణ తలసరి ఖర్చు పారుగు మందులకు నాలుగు రూపాయల వంతున మాత్రం ఖర్చు చేస్తున్నాడు.

అమెరికాలో సాధారణ తలసరి సగటు మందుల ఖర్చు 193 రూపాయలు అటు తరువాత స్వీడన్ ప్రస్తుతి అక్కడ తలసరి మందుల ఖర్చు రు. రు. 167లు. జపాన్‌లో 117 రూపాయలు, జర్మనీలో 146 రూపాయలుగా ఈ వ్యయం పుస్తకాలు అందనాలు తెలుపుతున్నాయి.

మందుల ఉత్పత్తిదారుల సంఘం వారు తయారు చేయించిన దేశ ఆరోగ్య సర్వేక్షణ ద్వారా ఈ వివరాలు తెలిశాయి.

ఈ ఆరోగ్యసర్వేలో ఇంకా ఇతర అంశాలపై వివరాలు కూడా చాలా వున్నాయి. పుట్టినవారు బ్రతకడానికి గల అవకాశాలు సరి సంవత్సరాలక్రితం 32 శాతం వుండేవి. కాని ఇప్పుడు అది 52.6 శాతానికి పెరిగాయి. పెన్సిలిన్ లోగడ ఏటా 27 మంది చనిపోయేవారు కాని ఇప్పుడు ఆ సంఖ్య 14 కి పడిపోయింది. లోగడ శిశు మరణాల సంఖ్య 183 వుండేది. ఇప్పుడు పెన్సిలిన్ 113 దాకా తగ్గింది.

గత 40 సంవత్సరాలలో కొన్నిరోగాల వలన మరణాల సంఖ్య గూడా తగ్గుముఖం పట్టింది.

1930—70 కి మధ్య ఈ అంచనాలు వేయబడినవి. కలరావలన మృతుల సంఖ్య అప్పటి 133 మంది నుంచి ఒకటిన్నర తక్కువ అయింది మశూచివలన అప్పటి 33 మంది నుంచి ఇప్పుడు ఒకరిన్నర తక్కువ మరణిస్తున్నారు.

ప్లేగువలన 1940 లో 7 గురు మరణించారు. కాని ఇప్పుడు ప్లేగువలన మరణాలు రికార్డు కానేలేదు. విరేచనాల కారణంగా మరణాలు అప్పటి 90 నుంచి 46 కి తగ్గాయి.

ఇక ప్రణాళికలలో ఆరోగ్యానికై కేటాయింపుల స్వరూపం ఇట్లా వుంది. మొదటి ప్రణాళికలో రు. 140 కోట్లు నాల్గవ ప్రణాళికలో 1076 కోట్ల రూపాయలమేరకు పెరిగింది. అయితే మొత్తం ప్రణాళిక పెట్టుబడితో పోల్చి చూసినట్లయితే దీని శాతం తక్కువ. అయితే ఆసుపత్రుల సంఖ్య 10 వేలనుంచి 14 వేలకు అక్కడనుంచి 125000 కు, అక్కడ నుంచి 240100 లకు తొలి ప్రణాళికనుంచి 4వ ప్రణాళికకు అవధులలో పెరిగింది.

వైద్య కళాశాలలు ఒకటో ప్రణాళిక నుంచి 4వ ప్రణాళికకు 42 నుంచి 93 కి పెరిగాయి. డాక్టర్ల సంఖ్య 65 వేలనుంచి అక్షా ఇరవై వేలదాకా పెరిగింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం : శాసన సభలో నిశిత విమర్శలు

(1వ పేజీ తరువాయి)

పెట్టారు.

విశ్వవిద్యాలయంలో ఉన్న ఉద్యోగాలు ఖాళీలను గూర్చి పత్రికలలో ప్రకటించకుండా, ఉపాధి కార్యాలయాలను సంప్రదించకుండా ఉపాధ్యక్షుడు నిబంధనలు విరుద్ధంగా నియమించినట్టు పేర్కొంటూ చివరకు కొన్నిచోట్ల బంట్రోతులను కూడా ఆయనయే నియమించినట్లుగా కొన్ని సందర్భాలు ఉల్లేఖించారు.

కొందరు ఆశ్రితులకు ఉద్యోగాలు యివ్వడంకోసం నిర్వహణ మండలిని, ఆకడమిక్ కౌన్సిల్‌ను ఉపయోగించుకోవడం నిబంధనల నుండి కొందరిని మినహాయించడం జరిగిందని కొన్ని సంఘాల అధ్యక్షుడుగా ఆయన తన అధికారాలను విపరీతంగా దుర్వినియోగం చేశారని సభ్యుడు చెప్పారు.

ఒక ప్రొఫెసరును నియమించిన 15 రోజులలోపే అమెరికా పంపడం జరిగిందని, ఆయనకు ఖర్చు కింద భారత వ్యవసాయ పరిశోధన మండలి తన నిధుల నుండి రు. 30 వేలు భరించిందని, ఆతడు చేసిన పని విలువ కట్టడం జరుగలేదని అన్నారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి జోక్యం చేసుకుంటూ, పరిపాలనలో అవకతవకలను సభ దృష్టికి తేవడం మంచిదేనని, అయితే వ్యక్తిగతంగా అవకీర్తికి దారితీసే ఆరోపణలను చేసేటప్పుడు వ్రాత పూర్వకంగా ఒక వారం రోజులు ముందుగా మంత్రికి యిచ్చి ఉండవలసిందని, అందువలన వాటికి మంత్రి సమాధానాలు తెప్పించ గలిగే వారని అన్నారు.

అదే విధంగా ఒక ప్రతిని సభా నిబంధనల ప్రకారం తమకు కూడా పంపాలని అన్నారు.

శ్రీ రత్నసభాపతి లిఖిత పూర్వకంగా మంత్రికి నిన్నటే యిచ్చారని సభాపతికి యివ్వనందుకు విచారిస్తున్నానని అన్నారు.

చాల తీవ్రమైన ఆరోపణలు వచ్చినపుడు ఇందు గురించి సభాన ఘం లేక మరొక ప్రత్యేక సంఘం ఏదయినాగాని దర్యాప్తు జరపాలని డా. టి. వి. ఎస్. చలపతిరావు (ప్ర. కాం.) సూచించారు.

ఇవి ఆరోపణలుగానవి పరిపాలనలో జరుగుతున్న అవకతవకలని, అందువల్ల సభాపతికి ముందుగా వ్రాసియివ్వాలనే నిబంధన వర్తించదని శ్రీ జి. రాజారావు (తె.ప్ర.స.) శ్రీ కె. గోవిందరావు (మి. క.) ప్రభృతులు వాదించారు.

సభ్యుడు పేర్కొన్న విషయాలను విశ్వవిద్యాలయం నిర్వహణ మండలికి పంపి, జవాబులు తెప్పించవలసి ఉంటుందని అంతవరకు తాము వాటిని గురించి ఏమీ చెప్పలేమని మంత్రి శ్రీ వెంకటరత్నం అన్నారు.

శ్రీ రత్నసభాపతి సభకు వ్రాసుకు వచ్చిన ఈ ఆరోపణలను చదువుతూ విద్యార్థులనీళ్ళ విషయంలో ఉపాధ్యక్షుడు ప్రతి ఏటా ఆరవై డెబ్బయి మంది తమను ఆశ్రయించి చదివారికి ప్రవేశాలకు కల్పించడం జరుగుతూఉన్నదని విశ్వవిద్యాలయం నిధులు తీవ్రంగా దుర్వినియోగం చేయడం జరిగిందని 80 వేలు గల్లంతు అయినట్లు కూడా తెలుస్తున్నదని అన్నారు.

జజూతి విషయం గూర్చి సభ దృష్టికి తెచ్చారు సంతోషం. అయితే అవ్యయం ఎవరికయినా జరిగినట్లయితే దాని పరిష్కారం పొందడానికి విశ్వవిద్యాలయం నిబంధనలలోగాని చట్టంలోగాని అవకాశం లేదా? ఉన్నట్లయితే ఏదయినా భయంతో అవ్యయం జరిగిన వ్యక్తులు అటువంటి నివారణ పొందడానికి వెనుకంజ వేశారా? ఈ విషయాన్ని కూడా పరిశీలన చేయవలసి ఉంటుంది. మంత్రి ఈ విషయం గురించి కూడా తమ సమాధానంలో వివరిస్తారని ఆశిద్దాము.

ఎర్రచందనం అక్రమ రవాణా

కడప జిల్లాలో లభ్యం అయే ఎర్రచందనం వ్యాపారాన్ని కేంద్ర వ్యాపార సంస్థకు అప్పగించడంతో కొందరు ఉద్యోగులు కొంత చెక్కు దొంగిలించి జపాన్‌వంటి దేశాలకు రహస్యంగా ఎగుమతిచేసి డబ్బు చేసుకుంటున్నారని శ్రీ రత్నసభాపతి అన్నారు.

శ్రీ పి. వి. కె. రావు (ఇం) జాలర్ల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వం మరుపలికమైన మార్పులు తేవాలన్నారు.

శ్రీ సి.హెచ్. సత్యనారాయణ (స్వ) మేలు రకం విత్తనాలు రైతులకు అందజేయుమని కోరారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) పాలనరపరాలో చాల లోపాలు ముఖ్యంగా కల్తీ జరుగుతున్నదన్నారు,

శ్రీ గెడ్డన్న (కొ. కాం) చెరువులు వేలం వేయకుండా జాలరులకే యివ్వాలన్నారు.

శ్రీ రుద్రరాజు సత్యనారాయణరాజు (అ.క) నైలాన్ వలలు సహాయ రేట్లకు యివ్వాలన్నారు. హరిజనులకన్నా మెరుగుపరచాలన్నారు.

శ్రీ కాజ రామనాథం (కాం) ఎరువుల కల్తీ లేకుండా చూడాలని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రభుత్వానికి సామరస్యం వృద్ధి గావాలని కోరారు.

శ్రీ ఎ. మదనమోహన్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అక్రమాలు అక్రిత పక్షపాతము పాటించారు. ఉపాధ్యక్షుల నైతిక మూరాలని కోరారు.

శ్రీ ఎర్రోజు సుబ్రహ్మణ్యం (కాం) ఒంగోలు అంబోతులను హెచ్చు పెంచాలన్నారు. భూములు ఎరువులవల్ల చవుడు ఎక్కిపోతున్నవని. భూసార పరిరక్షణ చేయాలన్నారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు (ప్ర.కాం.) పాలనరపరాలో ప్రజలకు మంచి పాలు దొరికే ఏర్పాట్లు చేయాలన్నారు. మధ్య మనుష్యుల వల్ల ఇబ్బందులు తీసివేయాలన్నారు.

శ్రీ సి.హెచ్. సత్యనారాయణ (స్వ) మేలు రకం విత్తనాలు రైతులకు అందజేయుమని కోరారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) పాలనరపరాలో చాల లోపాలు ముఖ్యంగా కల్తీ జరుగుతున్నదన్నారు,

శ్రీ గెడ్డన్న (కొ. కాం) చెరువులు వేలం వేయకుండా జాలరులకే యివ్వాలన్నారు.

శ్రీ రుద్రరాజు సత్యనారాయణరాజు (అ.క) నైలాన్ వలలు సహాయ రేట్లకు యివ్వాలన్నారు. హరిజనులకన్నా మెరుగుపరచాలన్నారు.

శ్రీ కాజ రామనాథం (కాం) ఎరువుల కల్తీ లేకుండా చూడాలని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రభుత్వానికి సామరస్యం వృద్ధి గావాలని కోరారు.

శ్రీ ఎ. మదనమోహన్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అక్రమాలు అక్రిత పక్షపాతము పాటించారు. ఉపాధ్యక్షుల నైతిక మూరాలని కోరారు.

శ్రీ ఎర్రోజు సుబ్రహ్మణ్యం (కాం) ఒంగోలు అంబోతులను హెచ్చు పెంచాలన్నారు. భూములు ఎరువులవల్ల చవుడు ఎక్కిపోతున్నవని. భూసార పరిరక్షణ చేయాలన్నారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు (ప్ర.కాం.) పాలనరపరాలో ప్రజలకు మంచి పాలు దొరికే ఏర్పాట్లు చేయాలన్నారు. మధ్య మనుష్యుల వల్ల ఇబ్బందులు తీసివేయాలన్నారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు (కాం) పాడి పరిశ్రమకు ప్రభుత్వం హెచ్చు ద్రవ్యాన్ని కేటాయించాలని కోరారు. రైతులకు వ్యవసాయ సౌకర్యాలు సమాయం పెంచాలన్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్) మన దేశంనుండి అరటిపండ్లు, ముక్కగుంపండ్లు విదేశాలకు ఎగుమతి ఏర్పాటులు మెరుగు కావాలన్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (కాం) హెచ్చు రాబడిగల విత్తనాలు వేస్తే మొక్కలకు జబ్బు రాని విధంగా పరిశోధనలు జరుపాలని కోరారు.

శ్రీ స్వర్ణ వేమయ్య (మి.క) ఎరువుల కుంభకోణంలో పూర్వ వ్యవసాయ మంత్రిపై వచ్చిన ఆరోపణల కథ ఎంతవరకు వచ్చిందో చెప్పాలని అడిగారు. బలహీనవర్గాలకు ఉద్యోగాలలో ప్రాధాన్యం పెరగాలన్నారు.

శ్రీ జె. వి. గంగాధర్ (కాం) నిజామాబాద్ జిల్లాలో రైతాంగానికి క్రయవిక్రయ సౌకర్యాలు పెంచాలని అడవుల అభివృద్ధికి హెచ్చు ద్రవ్య వహించాలని కోరారు.

శ్రీ వెంకటరెడ్డి (కాం) వ్యవసాయ విశ్వవిద్యాలయాల పరిశోధనలను నిర్వహణలను సాధించిన ఘనకార్యాలను ప్రశంసించారు.

శ్రీ ముద్రగడ పరమేశ్వరరావు (కాం) రైతులకు చేసే సౌకర్యాలు ఇచ్చే ద్రవ్యం సరాలలో ఇంకా వ్యవస్థితం కావాలన్నారు.

జపాన్ బ్యాంకులచే డాలర్ల పరిమాణం విడుదల

టోక్యో, ఆగస్టు 19 : డాలర్లలో అప్పటికప్పుడు వ్యాపారం చేసే పద్ధతిని టోక్యో బ్యాంకులు, ఇతర జపాన్ విదేశీ ద్రవ్య బ్యాంకులు వేటి నుంచి నిరవధికంగా విరమించేసినవి.

రాష్ట్రంలో 3700 గ్రామాలలో మంచినీటికి కొరత

— శాసనసభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19.

రాష్ట్రంలో 3700 గ్రామాల్లో మంచినీటి కొరత వున్నట్టు, పంచాయతీ వ్యవహారాల మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

శ్రీ రావిపాటి సదాశివుడు ప్రభృతి ఆయన సమాధానమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో రక్షిత నీటి సరఫరా పథకాలకు గ్రామస్థులు 25 శాతం విరాళం ఇస్తే ప్రభుత్వం మిగతా 75 శాతం ఖర్చును భరిస్తుందని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో అరుసండ్ల పరిశోధన కేంద్రాలు పని చేస్తున్నాయి. కొత్త కేంద్రాలను స్థాపించే విషయం ప్రభుత్వం యోచనలో లేదని వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం శ్రీధనెంకుల నరసింహం ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో తెలంగాణాకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు పదవీచ్యుతులైనారని వారిని తెలంగాణాకు బదిలీ చేసే విషయం ప్రభుత్వం ఆలోచించడం లేదని విద్యామంత్రి శ్రీ స్వర్ణవేమయ్య ప్రశ్నకు బదులు చెప్పారు. అసంబద్ధ ప్రశ్నలకు జవాబిస్తూ, ఆ ఉపాధ్యాయులు తెలంగాణాకు తమను బదిలీ చేయమని ప్రభుత్వాన్ని అడుగలేదని, అందులో కొందరు తమ భర్తలవద్ద ఉంటున్నారని కూడా మంత్రి శ్రీ సరసింహారావు వివరించారు.

వాడరేవు సముద్ర తీరాన జాలర్ల సౌకర్యార్థం దీనగృహం నిర్మించే విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని శ్రీ ప్రగడ కోటయ్య ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

—:o:—

పట్నాయక్‌కు ఉరిశిక్ష రద్దు చేయాలి

నవానికి ఒరిస్సా నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: నక్సలైట్ నాయకుడు నాగభూషణపట్నాయక్‌కు విధించిన మరణశిక్ష రద్దుచేయాలని కోరుతూ ఆయన తండ్రి శ్రీరామమూర్తిపట్నాయక్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఒక వినతి పత్రం సమర్పించారు.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాబ కృష్ణ చౌధురి, శ్రీ మనోమోహన్ చౌధురి, శ్రీమతి లలితాచౌధురి, ఒరిస్సా గాంధి స్మారక నిధి కార్యదర్శి శ్రీ రతన్‌దాస్ ప్రభృతులు శ్రీరామమూర్తిపట్నాయక్‌తోపాటు వున్నారు.

36 సంవత్సరాల వయస్సుగల నక్సలైట్ నాయకుడు నాగభూషణపట్నాయక్‌ను ఈనెల 25న రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉరి తీస్తారు.

శ్రీమతి గాంధి ఒరిస్సా నాయకులతో జరిపిన చర్చల సందర్భంలో స్వాతంత్ర్యానంతరం రాజకీయ కైదీలు ఎవరినీ ఉరితీయలేదని అంగీకరించారు. నాగభూషణ పట్నాయక్ రాజకీయ కైదీ అని, కాని సరిగ్గానా పరిగణిస్తున్నారని ఒరిస్సా నాయకులు ప్రధానికి చెప్పారు.

రాష్ట్రపతి బొంబాయి నుంచి తిరిగి వచ్చాక ఆయనకు కూడా వినతి పత్రం సమర్పించాలని వీరు సంకల్పించారు.

—:o:—

అమెరికాపై ప్రతీకార చర్యలుండబోవు

ఐరోపా సమితి, విపణి ప్రతినిధి ప్రకటన

బ్రిస్సెల్స్, ఆగస్టు 19 : అమెరికా ప్రభుత్వం దిగుమతులపై విధించిన సర్‌ఛార్జీకి ప్రతీకార చర్యలు ఏమీ తీసుకొనే ప్రతిపాదన లేదు అని ఐరోపా సమితి, విపణి కార్యవర్గం పేర్కొన్నది.

అటువంటి చర్యలు అమెరికా ఐరోపా దేశాల మధ్య వ్యాపారానికి చాలా ప్రమాదకరంగా పరిణమిస్తాయి అని కమిషనర్ శ్రీ రాల్ఫ్ హెచ్ సాండర్స్ అన్నారు.

వచ్చే మంగళవారం జనీవాలో జరిగే సమావేశంలో యీ విషయం అన్ని చర్చింపబడుతాయని కూడా ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన

దర్యాప్తు జరపాలనీ అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘం నిర్ణయం: భారత్, పాకిస్తాన్ లేఖ

తెహరా, ఆగస్టు 19 : తూర్పు బెంగాల్‌లో మానవ హక్కులు, చట్టబద్ధమైన పాలన ఉల్లంఘనలపై దర్యాప్తు జరపడానికి ఒక అంతర్జాతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘం నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘానికి సమితికి సలహా ఇచ్చే ప్రణాళిక ఉంది. తూర్పుబెంగాల్‌లో దర్యాప్తును నిర్వహించడానికి సహకరించవలసినదిగా భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలకు యీ సంఘం లేఖలు వ్రాసింది.

తూర్పుబెంగాల్‌లో సంఘటనలకు నేరుగా సంబంధంలేని దేశాల నుంచి ముగ్గురు ప్రముఖ న్యాయశాస్త్ర వేత్తలను అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘం యీ దర్యాప్తు నకు త్వరలో నియమిస్తుంది. తూర్పు బెంగాల్‌లోని పరిస్థితిపై దర్యాప్తు జరపాలన్న ప్రతిపాదనను భారతీయ న్యాయశాస్త్రవేత్త డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ నాయకత్వంలో పలు దేశాలు చేశాయి.

ముజిబ్‌పట్నాయక్‌గా వ్యవహరించాలి

యు హ్యాబ్‌కు సూచన

ప్రధాని మంత్రి విజ్ఞప్తి

కోల్కొ, ఆగస్టు 19 : బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్‌పట్నాయక్‌గాను. మృదువుగాను వ్యవహరించవలసిందని వార్సే ప్రధానమంత్రి శ్రీ ట్రిగ్వేలిలెల్లీ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్‌కు విజ్ఞప్తి చేశారు.

శ్రీ బ్రాటెల్లీ సందేశం గతవారంలోనే అందజేయబడినప్పటికీ విదేశాంగశాఖ అధికారి ఆ విషయం నిన్న వెల్లడించారు.

తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన పాశవిక చర్యకు అధికారిత్వ విరసవత్తాలాలని సూచిస్తూ స్థానికంగా ఏర్పడిన బంగ్లాదేశ్ కార్యాచరణ సంఘం వార్సే ప్రభుత్వానికి ఒక లేఖ అందజేసింది.

ఈజిప్టు, సిరియా, లిబియాల సమాఖ్య

ముగియనున్న రాజ్యాంగంపై నాయకుల చర్చలు

కైరో, ఆగస్టు 19: సమైక్య అరబ్ రిపబ్లిక్, లిబియా, సిరియా దేశాల నాయకులు నిన్న రాత్రి డమాస్కస్‌లో సమావేశమై, తాము సంకల్పించిన సమాఖ్య తాలూకు ముసాయిదా రాజ్యాంగంలో కొంత భాగాన్ని ఆమోదించారని విశ్వసనీయ వార్తా సంస్థ తెల్పింది.

సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ అన్వర్ సాదత్, సిరియా అధ్యక్షుడు శ్రీ హఫీజ్ ఎల్—అసాద్, లిబియా నాయకుడు కర్నల్ మొమ్మార్ గడ్దాఫీ మళ్లీ నేడు సమావేశమై ముసాయిదా రాజ్యాంగంపై చర్చలు జరుపుతారని, శుక్రవారంనాడు ఆ రాజ్యాంగంపై వారు సంతకాలు చేయవలసి వున్నదనీ కూడా ఆ వార్తా సంస్థ తెల్పింది.

హనోయ్‌కి మరికొంత సైనిక సహాయం

రష్యా అంగీకారం

మాస్కో, ఆగస్టు 19: హనోయ్‌కి మాస్కో మరి కొంత సైనిక సహాయం అందజేసేందుకుగాను సోవియట్ యూనియన్, ఉత్తర వియత్నాం కొత్త ఒప్పందాలు కుదుర్చుకున్నాయని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఒప్పందాలు కుదిరిన అనంతరం విన్న ఉత్తరవియత్నాం ప్రతినిధులు, రష్యా ఉప ప్రధాని శ్రీ వ్లాడిమిర్ నొవికోవ్—నాయకత్వాన సోవియట్ ప్రతినిధి వర్గం చర్చలు జరిపినట్లు కూడా టాస్ తెలియ జేసింది.

భారత్, రష్యా ఒప్పందానికి కొన్ని పార్టీల ప్రశంస

ప్రధాని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : భారత్, రష్యా ఒప్పందాన్ని ప్రతిఘటించడానికి కొన్ని పార్టీలు పెద్దయెత్తున నన్నాహాలుచేస్తున్నవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు రోజున పార్లమెంటులో కొందరు సభ్యులు మాట్లాడుతూ భారత్‌కు విత్రి జేసమేదీ ఏదీ లేదని చెప్పారని, కాని మరుసటి రోజున ఒప్పందంపై సంతకాలు జరిగేసరికి ఈ సభ్యులే ఆశ్చర్యపడ్డారని ఒప్పందాన్ని ప్రతిఘటించడానికి పెద్దయెత్తున నన్నాహాలు జరుగుతున్నట్లు తమకు తెలియజేస్తున్నదని శ్రీమతి గాంధి చెప్పారు.

ఆకాశవాణి కళాకారుల బృందం సమావేశంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ పై విషయాలు చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యపై ప్రభుత్వ విధానాన్ని, భారత్, రష్యా ఒప్పందాన్ని బలపరచడానికి ఆకాశవాణి కళాకారుల బృందం ప్రధానమంత్రి ఇంటికి వచ్చింది.

భారత్, రష్యా ఒప్పందంవల్ల భారత్ అనుసరిస్తున్న విదంధవిధానం అంతరించి పోలేదని, విదంర మీనమంటే మనం ఏదేశంతోను స్నేహంచేయరాదని అర్థంకాదని, ప్రతి సమస్యను వేరుకాని విడిగాట్టి స్వతంత్రంగా ఆలోచించి తగు నిష్పక్షపాతాలకు రావడం విదంధవాదమని, మనస్వాతంత్ర్యం, స్వేచ్ఛ ఏకపక్షంలోను దెబ్బతినడానికి అంగీకరించబోమని శ్రీమతి ఇందిరాగాంధి వివరించారు.

విడుదలై న చిత్రాలు:

మర్యాద

గుసగుస్సాలాడ్డా హడిక్ జై తో ప్యార్ కైసా హైనా. . అంటే కోపంలోనే యింత అందంగా వున్నావు భామామణి మన్ను ప్రేమించిచస్తాడు యింకా ఎంత అందంగా ఉంటావోనని భావార్థం. పాడిన వాడు కిశోర్‌కుమార్. పెదాలు కదిపినవాడు రాజేష్‌ఖన్నా. కథానాయిక మాలాసిన్హా.

మర్యాద చిత్రంలో కల్యాణ్‌పీఆనంద్‌జీలు చాలా హుషారుగా తయారు చేసిన పాట యిది. ఇలాంటివే మరో రెండు మూడున్నాయి. కిశోర్ మంచ్ జాయెగా ఆంటూ కిశోర్‌కుమార్ గోం చేస్తాడో పాటలో. . లతితో ఫిలిప్స్ మర్యాద చిత్రంలో నలుగురు పెద్ద నటుల్ని తీసుకున్న నిర్మాత, వాళ్ళు నలుగురు ఒకర్ని ఒకరు నమిలి మింగేయటానికి పూనుకుంటూ వుంటే దూరంగా నిలబడి తమాషా చిత్రం చేసుకుంటా; కథలో సినిమా గిరమ్ మసాలా అంతా మొహమాటం లేకుండా కూరి వాళ్ళనిచూట పెట్టాడు— ఫ్యమ్ మార్కు అక్కున్న రాజకుమార్ పేరు రాజాబహదూర్. రాజేష్‌ఖన్నా పేరు రాజన్. ప్రాన్ పేరు ప్రాన్. మాలాసిన్హాకి రెండు వేషాలున్నాయి. లక్కీ లతితా అనే కవల పిల్లల చిత్ర నామె అవలీలగా పోషించింది.

మదరిండియాలాంటి మరచి సినిమా పక్కిన్‌ను తిరగవేస్తే ఏంపీలేదింది కాని నలుగురు లేక ర్ గురు నటుల్ని తారావధానికి ఒక్కసారి తీసుకొచ్చింది. అందులోని వాళ్ళే మనోజ్, రాజేంద్ర, రాజకుమార్‌లు. సినిమాల్లో వాటాకీయతకు రోజుల్లేవేమో అనిపించాడు డిరెక్టర్‌కుమార్. డైలాగులు చెప్పటం అంటే గొణగడం అని కూడా అనిపించాడు కొన్నాళ్ళు. కాని రాజకుమార్ దక్షిణాది న సీనియరైన డైలాగు ఇంగువ చెప్పటంలో కొత్త పద్ధతి తీసుకొచ్చాడు. అతన్ని అభిమానులు హాలీవుడ్ నటులతో పోల్చుకుంటూ వుం రు. పైగా రాజకుమార్ సీనియరు. జూనియర్ అయిన రాజేష్‌ఖన్నాని కొన్ని సీనుల్లో నిర్దాక్షిణ్యంగా తినేశాడు. మాలాసిన్హా వెల్లపిల్లగా , పట్టి వానవు నాట్యకత్తెగా జీవించింది. చివర పిచ్చి దానిగా చాలా బ్రహ్మాండంగా నటించింది. ప్రాన్ విలన్. ఈ ప్రాన్ యింతవరకు ఎన్ని పాత్రలకు ప్రాణం పోశాడో వెంటనే లెక్క తెలియదు కాని ప్రతి పాత్రకు ఒక కొత్తరకం మానరిజమ్స్ ప్రవేశ పెడుతూనే వుంటాడు. ప్రాన్ రాజకుమార్‌లు తటస్థపడ్డ సన్నివేశాలల్లో పద్యాలు ఒపాలు కురుక్షేత్రం నాటకంలో వన్స్‌మోర్‌లాగే యిద్దరికీ పడుతూంటాయి.

రాజబహదూర్ - తండ్రిని కాదని ఇ వళ్ళే పిల్ల లక్ష్మిని పెళ్ళాడతాడు. రాజన్ లతిను ప్రేమిస్తాడు. ఒక దశలో రాజు స్థానంలో రాజన్ రావలసి వస్తుంది. కథలో యీ చిక్కుకు తోడు ప్రాన్ ఆస్తి కోసం భూచిలు చేయాలని పన్నాగం వేస్తూ వుండటం ఒకటి మరీ నస్సెన్సు తీసుకు వస్తుంది. చివర కథ సుఖాంతమవుతుంది.

బతిగారు కుటుంబం లో రాజబాబు, రాజ శ్రీ

అయితే కథ కోసరం యీ సినిమా చూడమని చెప్పదల్చుకోలేదు కనుక కథ కూడ యిక్కడ చెప్పదల్చుకోలేదు. ఇంతమంది హేమాహేమీలు హెలన్ డ్యాన్సు, నాలుగు కమ్మని పాటలు, గంభీరమైన సంభాషణలు వున్నాయి. గనుక సత్కాలక్షేపం కోసం సకుటుంబంగా చూడటం మంచిది. రాజేష్‌ఖన్నా అభిమానులకు ఒకటి రెండు పజిల్స్. కదిలిపోయే రైల్లోకి రెండు చేతుల్తో ట్రేటు పట్టుకునిఅతడెట్లు దూకెను? ఫ్యాంటులోపలికి లొక్కా దోపుకోకుండా పొడుగు చొక్కా ధరించి దానిపై నల్లని గుడ్డబెల్టుపట్టడం ఎందుకు ధరించెను?

రాజకుమార్ మీసం పుందా? లేదా అని ఎందుకు ఒక్కోసారిచూసుకోమచూపుంటుంది? అని ఎవరైనా అభిమానుల్ని అడిగినా ఫర్వా లేదు కాని యీ చిత్రం మాత్రం యువకులకో ఛాలెంజ్. . ప్రాన్ అమాంతంగా పెదాల మధ్య నున్న సిగరెట్‌ను మింగేస్తాడు. మళ్ళీ అడ్డ ఫొగపడతాడు. ఇది చేయగలరా? —ఈ పెద్ద నటుల హిస్ట్రియానిక్స్ మధ్య పోటీతో పాటు యీ చిత్రంలో తొండుమలోగా అసిత్ సేన్ గెస్టు ఆర్టిస్టుగా రాజేంద్రనాథ్ కడుపుబ్బ నవ్విస్తారు. తతిమ్మా పాత్రలలో బిపిన్ గుప్తా జానకీదాస్‌దులారీ ప్రభృతులున్నారు. మాటలు చాలా నిండుగా గంభీరంగా వున్నాయి. సతిష్ భట్నాగర్. దర్శక నిర్మాత అరవిందసేన్. ఫొటోగ్రాఫి కూర్పు ప్రకృతి అందాలను కళ్లకు కట్టినట్టు చూపెడుతుంది. ఈ సాంకేతిక నైపుణ్యం కాలక్షేప పుష్టి గల యీ చిత్రాన్ని యస్. యస్. ఫిలిమ్సు అనే మాతన హిందీ చిత్రాల పంపిణి సంస్థ తమ తొలి కానుకగా విజయవాడ ఉత్సవశిలోను యితర కేంద్రాలలోను విడుదల చేశారు. వారికి మంచి లాభాలు వచ్చి మర్యాద మరింత పెరుగుతుంది—

—వీర జీ

మైనా సుందర్ హూ

మహమూద్, బిశ్వజిత్, వీరాచందావార్కర్, డేవిడ్, ముక్రీ, అశిష్‌కుమార్, అరుణా ఇరాని, జయశ్రీ, టి. సులోచన ముస్సగురువారితో ఎ. వి. ఎం.వారు ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన హాస్యరసభరితమైన హిందీ చిత్రం మైనా సుందర్ హూ.

కృష్ణన్‌పంజు డైరెక్టు చేసిన ఈ చిత్రానికి కె. బాలచందర్ కథ, పండిట్‌ముఖరాం శర్మ మాటలు, ఆనంద్‌బక్షీ పాటలు వ్రాయగా శంకర్‌జైకిషన్‌లు సంగీతం సమకూర్చారు. ఆంధ్రలో ట్యరలో మహావీర్ ఫిలిమ్స్ ద్వారా విడుదల కానున్న చిత్రమిది.

హోథి మేరే సాథి

రాజేష్‌ఖన్నా, అనూజా, మదన్‌పురి, సుజిత్ కుమార్, కె. ఎన్. సింగ్, మహమూద్ జూనియర్, డేవిడ్, కృష్ణకాంత్, రణధీర్, దేవర్, నాజ, అభిభట్టాచార్య, బేబీటెంకు ముస్సగురువారితో కాంజి ఎం. ఎం. ఏ చిన్నప్ప దేవర్ దేవర్ ఫిలిమ్స్ (మద్రాసు) బ్యానర్ క్రింద ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం హాథి మేరే సాథి సెప్టెంబరులో ఆంధ్రలో విజయా పిక్చర్స్ ద్వారా విడుదల కానుంది.

ఏనుగులు, చిరతపులులు, సింహాల మధ్య పెరిగిన ఒక అనాథబాలుని చిత్రచరిత్రను వివరించే ఈ చిత్రంలో ఏనుగులు డాక్టర్‌ను పిలవడం, టెలిఫోన్ రిసీవర్ అందుకోవడం లాంటివి అన్ని పనులు చెయ్యడం హైలైట్. స్పిన్ దేవర్ (నిర్మాత) కథ, ఇంద్రరాజు నందే మాటలు, ఆనంద్‌బక్షీ పాటలు వ్రాయగా క్యాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చిన చిత్రమిది.

సూర్యరాజ పిక్చర్సు తొలి చిత్రంలో విజయలలిత

★ అవీ - ఇవీ - అన్నీ ★

సీత—గీతగా హేమమాలిని

హేమమాలిని మార్కెట్ చాలా బాగుంది. ఆమె యిప్పుడు ఒక చిత్రంలో రాజేష్ ఖన్నా లాంటి రెండు పాత్రలు ధరిస్తున్నది. ఆ సినిమా పేరు సీతా—గీత. సీతా అమాయకురాలు. గీత గడుసరి. ఈ చిత్రంలో రెండు విభిన్న తత్వాలు గల పాత్రలను హేమ పోషిస్తున్నది. రూపేష్‌కుమార్ విలన్. ఇటీవల హేమా, రూపేష్‌కుమార్ చేతుల్లో కొరడాదెబ్బలు తిన్న వ్యక్తం తిరిగి హేమతోతిలో రూపేష్‌కుమార్‌కు కొరడా లాక్కుని కొట్టిన సన్నివేశం రెండు చిత్రీకరించారు. రూపేష్‌కుమార్‌కి, హేమకి కూడా దెబ్బలుతగిలాయి. నిర్మాత రమేష్‌దేవ్.

ఆనంద్

తనకు మరణం తప్పదని తెలుసు. కాని ఆనంద్ నిరాశించ లేదు. బ్రతికిన నాలుగు రోజులూ సంతోషంగా వుండడమే అతనినమతం. కనకనే ఎంపామా బ—ఔట్‌స్టాండింగ్ అనే భయంకర వ్యాధితో బాధ పడుతున్నా చివరి క్షణం వరకు నవ్వుతూ అందరిని నవ్విస్తూ గడిపాడు. డాక్టర్ బెనర్జీ ప్రేమించినబాబాయి వారికి తెలియకుండానే సమాధానాలు జరిపించి పెళ్ళి చేస్తాడు. చివరకు కన్న మూసి అందరి హృదయాలలోను మరపురాని స్థానమున్నది పేరుతెచ్చుకుంటాడు.

రాజేష్‌ఖన్నా , అమితాబ్‌బచ్చన్, రమేష్ దేవ్, సుమితాసన్యాల్ , అభిభట్టాచార్య, సిమ, ఆసిత్‌సేన్, ఆత్మారామ్, జానీవాకర్, దారా సింగ్ ముస్సగురు వారు నటించిన టూపాం చిత్ర వారి ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం ఆనంద్ కథాంశమిది. హృషికేశ్ ముఖర్జీ డైరెక్టు చేసిన ఈ చిత్రానికి సలిల్ చౌధురి సంగీత దర్శకుడు. మాటలు గుల్జార్, పాటలు గుల్జార్, యోగేష్ వ్రాశారు.

అందాజ్

ఒకరికి భార్య— మరొకరికి భర్త లేరు. అయితే ఆ యిద్దరికీ అంతకు ముందే పుట్టిన పిల్లలు ఎనిమిది, డిపు ఒక స్కూల్లో నే చదువుకొంటున్నారు. ఆ బిడ్డల స్నేహం వారి తలిదండ్రులు రవి (పమ్మాజపూర్) సీతల్ (హేమమాలిని) ల పరిచయానికి, తదుపరి ప్రేమానురాగాలకు దారితీసింది. అయితే ఆ ప్రేమకు వున్న ప్రతిబంధకాలు ? అద్దే పమ్మాజపూర్, హేమమాలిని, రాజేష్‌ఖన్నా, సిమ, అరుణాఇరాని, బేబీ గౌరి, డేవిడ్ ముస్సగురు వారితో సిప్పి ఫిలిమ్స్ రమేష్ సిప్పి డైరెక్టు చేసిన అందాజ్ ఇతివృత్తం. శంకర్‌జైకిషన్‌ల సంగీతం.

బొమ్మా బొరుసా లో సచ్చు

మాతృప్రేమ

పసిపిల్లకు పాండబ్బాలేదు. ఇంట్లో బియ్యంలేవు. అవీలేవు. ఇవీలేవు, ఏవీలేవు— అన్నీ నిండుకున్నాయి అంటూ రెండోభార్య గంపగయ్యాలి రాధాకుమారి సాధిస్తుంటే సంతాన భాగ్యంలేని నిర్భాగ్యుడు నిరుద్యోగి— భూషణం భార్యను ఒక్కసారి కళ్లలోకి చూశాడు. ఒక్క చిరునవ్వు నవ్వాడు.

కాంతం .. మన ఒక్క కుటుంబమేకాదు; మనలాటి నూటికి తొంబై కుటుంబాల దుస్థితి యిది...కాంతం. మనకు ధనంలేకున్నా జనం ఉన్నారు. మన వెనుక ఎనభై తొమ్మిది కుటుంబాలున్నాయి. మనదే పెద్దరిటి. కాకూడదని పెద్దవాళ్ళ ప్రయత్నం. అవుతుందేమోనని మన ఆశ. ఆ ఆశతోనే ఎత్తైన జరుపుతున్నాం. పాతవాళ్ళు కొత్త బురఖాల్లో, కొత్తవాళ్ళు పాత ముసుగుల్లో గెలుస్తారు. పదవులకు వస్తారు చూద్దాం. కొత్తవాళ్ళు పాతవాళ్ళవృతాలో ? పాతవాళ్ళు కొత్తదారి తొక్కుతారో చూద్దాం. మన వేళం బాగుపడే రాత ఉందో లేదో చూద్దాం.

దీర్ఘోపన్యాసాన్ని ముగించి నగర్యంగా స్టేజిదిగిన రాజకీయనేతల్లా— భూషణం గబగబా గదిలోకి వెళ్లాడు. భార్యా పిల్లలూ పిరాంత పోయి అలానే నిల్చుండిపోయారు.

ఈ రసవత్తర దృశ్యం—భానూ మూవీస్ వారి సరిచలన చిత్రం మాతృప్రేమలోనిది

ఎం. వి. రామన్ స్మృతి

ప్రఖ్యాత ఎడిటర్ డైరెక్టర్ ఎం. వి. రామన్ 7 వ తేదీ శనివారం మరణించారు. ఆయన రిపాజు అనే హిందీ చిత్రం డైరెక్టు చేస్తూ వున్నారు. ఈ చిత్రంలో మాలాసిన్హా కథానాయిక.

జానే అంజానే

షమ్మీ పూర్, శివాచంద్రా వారఅర్, సంధ్యా రాయ్, వినోద్ ఖన్నా, హెలన్, సులోచన, లలితా పవార్, కె. ఎన్. సింగ్, రుమల్, సజ్జన్, గుల్షాన్ బేరా, హాబీబ్ జయంత్ ముస్సగురు వారితో శక్తి ఫిలిమ్స్ బ్యానర్ క్రింద దర్శక నిర్మాత శక్తిసామంత ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "జానే అంజానే" ఒక తల్లి కడుపున పుట్టి పోలీసు ఆఫీసరైన హేమంత్, ఆ తల్లికే రహస్య ప్రణయ ఫలితంగా జన్మించిన రామూకు మధ్య జడ్జిగారి అమ్మాయి మాలను ప్రేమించడం ఫలితంగా నిర్వాజ్ఞ విపరీత పరిణామాలను వివరిస్తుంది.

మధుసూదన్ కథల్కర్ కథ, ప్రజేంద్ర గౌర్ మాటలు, హృదయ్‌జై పూరీ, ఎస్. హెచ్. బిహారీ, గుల్షాన్ బేరా పాటలు వ్రాయగా శంకర్ జైకిషన్‌లు సంగీతం సమకూర్చారు.

అల్ బేలా

హిందీచిత్రరంగంలోని ప్రముఖ హాస్య నటులు మెహమూద్, ఐ. ఎస్. జోహర్, రాజేంద్రనాథ్, (బ్రహ్మచారి, ముక్రీ, అసిత్‌సేన్ అమర్‌జీత్, రమేష్‌దేవ్, అరుణాఇరాని, ఆన్ టున్ ముస్సగురువారితో శ్రీ జి ఫిలిమ్స్ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన హాస్యరసభరితచిత్రం అలీబేలా, దర్శకుడు పి. ఇనిమల్,

లగన్

అగ్నిపక్షిగా పెళ్ళాడిన భార్యను అలక్ష్యం చేసి ఒక వస్త్రాల విపణివీధిలోఅందమైనముగ్ధు (ప్రేమభాత్ర) సౌజన్యవతియైన భార్యతోసమాన్ మర్గంలో జీవిస్తున్న అన్న అజయ్‌సాహిని)ల కథ యిది. అర్. కె. కంబైన్స్ (మద్రాసు) వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఈ హిందీ చిత్రంలో సునీల్, ధర్మేంద్రజలాల్, బిందూ, సులోచన, జయశ్రీ, టి. డైలాస్, చిత్రాలు కూడా నటించారు. ఈ చిత్రానికి రామన్న దర్శకుడు. కె. ఎస్. గోపాలకృష్ణన్ కథా రచన, పండిట్ ముఖరాంశర్మ మాటలు,

నియమానుసారం ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టుతో పళ్ళు తోముకుంటే, ఇగుళ్ల బాధలను దంతక్షయాన్ని అరికట్టుతుంది.

ఇగుళ్ల బాధలను, దంతక్షయాన్ని అరికట్టటంలో, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టు వల్ల కలిగిన ఆశ్చర్యకరమైన ఫలితాలను పిన్నలు, పెద్దలు, ఒకే రీతిగా ప్రశంసిస్తూ, అయాచితంగా ప్రశంసా పత్రాలను పంపారు. జెఫ్రీ మానర్స్ అండ్ కో. లి. వారి ఏ కార్యాలయంలోనైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును.

"ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ప్రతి రోజూ దానిని వాడమని నిర్దేశించిన వైద్యునికి, నా మనఃపూర్వక కృతజ్ఞతలు....దానిని వాడిన పదిరోజుల్లో, 16వ యేట కూడా, నా పళ్ళు తెల్ల పడ్డాయి, శుభ్రపడ్డాయి. ఆరోగ్య వంతమైన ఇగుళ్లలో గట్టిగా ఎలుపు తున్నాయి...."

—మీరాతి భూషణ్ కోష, కలకత్తా

"మీ ప్రసిద్ధ ప్రత్యేకతైన టూత్‌పేస్టును, రోజూ దాన్ని తమరు నిండి. నియమానుసారంగా వాడుతున్నాను. ఈ వాడికి నా పళ్ళపై చెక్కు చెదరకుండా ఉన్నాయి....అప్పుడే కంటి ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టు ఉపయోగించిన నేను నమ్మతున్నాను. అది రంగు పైచ్చుపైనే స్పష్టింపబడిన టూత్‌పేస్టు కావటమే అందుకు ముఖ్య కారణం...."

—ఎస్. ఎస్. కపర్డి, కోయంబత్తూరు

సక్రమ దంత పరిరక్షణ కోసం, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హెన్స్ డబుల్-వేక్షన్ టూత్‌బ్రష్‌ను ధాత్రి. ప్రోడక్టు ఉపయోగించండి....నియమానుసారంగా మీ దంత వైద్యుని పద్ధతిని పెట్టండి!

ఉచితం! "దంతములు ఇగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అను విపరజాత్మకమైన చిన్న రంగుల పుస్తకము ఈ పుస్తకము 10 భాషలలో లభిస్తుంది. దాని కొరకు, పోస్టు ఖర్చులకై 20 పైసల రసీదు బిళ్లను, మానర్స్ సెంటర్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బాక్స్ నం. 10031, బొంబాయి-15 నంపండి.

పేరు _____ వయస్సు _____

చిరునామా _____

ఆంగ్లము, హిందీ, మరాఠీ, గుజరాతి, ఉరదు, బెంగాలీ, తమిళం, తెలుగు, మళయాళం, కన్నడ భాషలలో ఏది కావాలో సూచిస్తూ, దాని క్రింద సరిగ గీయండి. Z-3

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

MR-482 TEL

ప్రతి వివాహితుడూ నిరోధ్‌గురించి తెలుసుకో వలసిందేమిటి?

ఇది పురుషులకు సురక్షితమైన, సుఖమైన కల్పుడతొడుగు. అవసరంలేని గర్భధారణ జరుగుతుందేమోనని దిగులుపడనవసరం లేదు. ప్రపంచమంతటా ఆనందమయ అయిన లక్షలాది దంపతులు అనుసరిస్తున్నట్లుగా—మీకు మరి పిల్లలు కావాలనుకొనే వరకు, సంతాన నిరోధం చేసుకోవచ్చు. సర్వోత్తమమైనది. అనుపత్రికో, డాక్టరు వద్దకో వెళ్లనవసరంలేకుండానే మీరు నిరోధ్ వాడవచ్చు. జ్ఞానపరం పొందుకోండి. కుటుంబ నియంత్రణకుగాను తరతరాలుగా ప్రపంచ ప్రసిద్ధిదెందిన పద్ధతి యిది. మీ వైవాహిక జీవితం ఎంత ఆనందదాయకం కాగలదో ఆలోచించండి. మరోబిడ్డ కావాలనుకొనేవరకు నిరోధ్ వాడండి. ప్రవర్తుత్వ సహాయంద్వారా 15 పైసలకు 3 కొన్నవ్వల్ల వరకే అన్నిచోట్ల దొరుకుతోంది.

Govt 71/120

చర్మ వ్యాధులు!

డా. శంకర్ నారాయణన్ బి. ఎ. బి. ఎల్, సిద్ధ విభాగంలో విస్తృత పరిశోధనలు కావించి ఎగ్జిమా, చర్మం పిట్టులు, రసి కారుట, స్పోరియాసిస్,(స్కాల్ ఫాల్కెమన్) సర్వజ్ఞానం లేకపోవుట, నల్ల మచ్చలు యింకా యితర చిత్ర చర్మవ్యాధులకు విశిష్టమైన చికిత్సలను కనిపెట్టారు. రోగులు ఆయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకుని మందులు తీసుకొనవచ్చును.

గమనిక: ఆయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంక్లీనులో వ్రాసి మందులను పోస్టు ద్వారా తెప్పించుకో వచ్చును.

దీనాలు: 20—8—71 జీపర్ లాడ్జి
ఒంగోలు: 21—8—71 హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్
నెల్లూరు: 22—8—71 శ్రీలోకులలాడ్జి
తిరుపతి: 23—8 71 హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్‌ఎదుట

ANANDA VAIDYASALA
PALANI (Tamil Nadu)

'హల్ చల్' విడుదల

ఒ. పి. రాల్హాన్ కోటి రూపాయలు ఖర్చు పెట్టి తీసిన హాడావుడి చిత్రం హల్‌చల్ యీ వారం ఢిల్లీలోను ఉత్తరప్రదేశ్‌లోను విడుదల అయింది. ఇందులో రాల్హాన్‌తోపాటు హెలన్, ప్రేమ్‌చోప్రా చాలామంది దేశ విదేశ నాట్యకత్తెలు పాల్గొన్నారు. తలాష్ తీసి బాగా పైకం చేసుకున రాలాన్ హల్‌చల్‌ను కూడా చాలా భారీఎత్తున తీశాడని పబ్లిసిటీ తెలుపుతున్నది.

విజయవాడ సినిమాలు

శ్రీనివాస : ఆనంద్, మారుతి—స్వర్గం, కృష్ణ మహల్— భలేపాప, సరస్వతి—భాగ్యవంతుడు, రాజకుమారి—బంగారు కుటుంబం, దుర్గాకళామందిరం—రైతుబిడ్డ, అలంకార్—కళ్యాణమండపం, రామా—అదృష్టజాతకుడు, లక్ష్మి—శ్రీనుంతుడు, విజయ—శ్రీ వేంకటేశ్వర వైభవం, వైహింద్—పగ, వినోద—అహారాధ, లీలామహల్—మూవర్ ఆర్గోనవరాగ్—పరలోమోటార్‌సైకిలు, ఊర్వశి—మర్యాద, దుర్గామహల్—రాజాపేద.

జంటనగరాలోని చిత్రాలు

సంగం, రీగల్, అంజలి—రవుడి రంగడు, వాల్, బాలాజి చిత్రమందిర్—పగ, సురస్కాల్, పారడైజ — అదృష్ట జాతకుడు, శాంతి, రాజేశ్వర్—శ్రీ వేంకటేశ్వర వైభవం, అమర్—జనరాజుబుద్ధేలు, ప్రభాత్, చిత్రాంభాగ్యవంతుడు, సాగర్, అలంకార్—బంగారు కుటుంబం, డిపిక్, సౌంబ్రి—కళ్యాణమండపం, బసంత్—జలేపాప, సెంట్రల్—శ్రీనుంతుడు, అప్సర—పతి అనూయ, సవరంగ్, శ్యామ్, ఆక్, కల్పన, అజంతా— లాలోస్ మేనేక్, అశ—స్కైలైన్, మిరర్వ, స్వీపు — అప్ ఆయే బహార్ ఆయా, దిల్లాల్, యాకుబ్—వయాజమానా, బహారుబ్, శ్రీపాయి—అందాజ్, కృష్ణ—చోటి బహు, మనోహర్, ప్రకాష్—మర్యాద,అశోక్—పర్యాన, చిత్రాంతి—దోస్తీ, రామకృష్ణ, 35 ఎమ్. ఎస్.—ప్యారేకి కహాని, లక్ష్మి—ఆనంద్, సుభాష్—జీలా, పాలస్—జాగ్ అంజాజీ, రామకృష్ణ, 70 ఎం. ఎమ్.—ది డ్రిడ్స్ ఎట్ రెజీబ, సంగీత్—ఎయిర్‌పోర్టు, ప్లెజా—ది (డ్రమ్) ఆఫ్ డెస్టిని. రాజాత్‌మహల్—ది రెకింగ్‌క్రూ, తిరోల్— బ్లాక్ జర్డ్స్ ఫ్రెస్ట్, సుందాజ—పర్వేనల్.

"కళ్యాణమంటపం" చిత్రదర్శక, నట బృందం "ప్రేక్షక సందర్శన యాత్ర"

కళ్యాణమంటపం చిత్రం పై ప్రజల అభిప్రాయాలను , విమర్శలను స్వయంగా కలుసుకొని, తెలుసుకొనడానికై దర్శక నిర్మాత శ్రీ వి. మధుసూదనరావు, కళ్యాణమంటపం సాంకేతిక, కళాకారుల బృందంతో ఆగస్టు 1 నుండి 7 వరకు రాష్ట్రంలో పర్యటించారు. విశాఖపట్నంనుండి ప్రారంభించి తిరుపతి వరకు విజయనగరం, కాకినాడ, రాజమండ్రి, భీమవరం, ఏలూరు, విజయవాడ, బందరు, తెనాలి గుంటూరు, నెల్లూరు కేంద్రాలలో ఆయన పర్యటించారు. ప్రతి కేంద్రంలోనూ ఇష్టాగోష్ఠి కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేసి అభిప్రాయాలను ముఖాముఖి తెలుసుకున్నారు.

విశాఖపట్నంలో ప్రముఖ రచయిత శ్రీ రాతకొండ విశ్వనాథశాస్త్రి, స్థానిక జర్నలిస్టు శ్రీ ప్రసన్న కుమార్ మాట్లాడారు. భీమవరం మొదలైన పట్టణాలలో కొందరు పెద్దలు, పండితులూ— ముగిరవు సహజంగా వున్నదంటే, గుంటూరు మొదలగు కేంద్రాలలో అంత చదువుకున్న, సంస్కారముఖి ఆత్మహత్య చేసుకోడం బాగుండలేదు. అందువల్ల అనుకున్న సందేశం అందించలేక పోయారని యువతరం నుండి విమర్శ వచ్చింది. విశాఖపట్నంలో ఇష్టాగోష్ఠికి అధ్యక్షత వహించిన ఆంధ్ర యూనివర్సిటీ స్టేజిడ్రామా డైరెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు,మునిసిపల్ చైర్మన్ శ్రీ రమణ, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ ఎం. శ్రీనివాసరావు ప్రభృతులు మాట్లాడారు. విజయనగరంలో జరిగిన ఇష్టాగోష్ఠికి స్థానిక మహిళా కళాశాల లెక్చరర్ శ్రీమతి సరోజిని అధ్యక్షత వహించారు. కాకినాడ, రాజమండ్రి లలో విమర్శలకన్న ఎక్కువ ప్రశంసలే వచ్చాయి. ఈ రెండు చోట్ల కార్యక్రమాలకు జిల్లా కలెక్టరు శ్రీ మాలపాండయ్య కూడా హాజరైనారు. రాజమండ్రిలో ఇష్టాగోష్ఠికి సబ్‌కలెక్టరు శ్రీ ఉజ్జ్వల్‌కాంత్‌రే అధ్యక్షత వహించారు. ఏలూరులో జరిగిన ఇష్టాగోష్ఠిలో కుమారి విజయలక్ష్మి అనే విద్యార్థిని ఎంతో ఉద్వేగంతో మాట్లాడి, ఆ కార్యక్రమంలో అంతకు ముందు వచ్చినవిమర్శలకుతాపీజవాబుచెప్పడం జరిగింది.

తెనాలి, బందరు మొదలైన చోట్ల ఇష్టాగోష్ఠికార్యక్రమాలలో చిత్రం పేరుగు అసహేద్య కుండా సాగడం, చిత్రంలో ఎక్కడా అసభ్యత లేకపోవడం యీ చిత్రంలో ప్రత్యేకతలుగా సేర్కొంటూ ఉపాధ్యాయులు, పండితులు, మహిళలు ప్రశంసించారు.

నెల్లూరులో నిష్కా వారు, నిష్ఠా వారు కళ్యాణమంటపం కళాకారులకు అభినందన సభలు నిర్వాటు చేశారు. తిరుపతిలో జరిగిన ఇష్టాగోష్ఠిలో చిత్రాలకు చెందిన బర్నలిస్టు శ్రీ శ్రీహరి చాలా ఆవేశంగా మాట్లాడుతూ ఈ చిత్రంలో ప్రతి సంఘటన మనకే జరుగుతున్నట్లనిపిస్తుందని, సమాజంలో మార్పు రావాలంటే యిట్టి చిత్రాలు రావాలని అన్నారు.

శ్రీ మధుసూదనరావు పర్యటించిన 12 కేంద్రాలలో కార్యక్రమాలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరైనారు. మహిళల యీ ఆదరణ దర్శక నిర్మాత శ్రీ మధుసూదనరావును సటీ నటులు కుమారి కాంచన, గుమ్మడి,రమాప్రభ, శ్రీమతి అంజలీదేవిలను చాలా ముగ్ధుల్ని చేసింది.

ఏలూరులోను గుంటూరులోను లైన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన ఇష్టాగోష్ఠి లోనూ స్త్రీలు ఎక్కువగా పాల్గొన్నారు. విజయవాడలో మహిళా మండలి కార్యక్రమంలోనూ, స్టెల్లామేరీస్ కళాశాలలో ఇష్టాగోష్ఠి కార్యక్రమంలోను కళ్యాణమంటపం చిత్రం పై మహిళల నిష్పక్షిక అభిప్రాయాలు తెలుసుకొనడానికి వీలు ఏర్పడింది. చాలా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో చిత్రంలోని అతి స్వల్పమైన లోపాలు కూడా సేర్కొనడం చూస్తే ప్రేక్షకులు యీ చిత్రాన్ని ఎంత శ్రద్ధగా చూచారో అర్థమవుతుంది. శ్రీ మధుసూదనరావు అందుకు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాయలున్న చెట్టుకే రాళ్ళు తగుల్తాయని, చిత్రంమొత్తం మీద బాగా వచ్చినందువల్లనే చిన్న చిన్న లోపాలు కూడా సహించలేక పోతున్నారని ఆయన అన్నారు. వారం రోజులు జరిగిన యీ పర్యటనలో శ్రీ మధుసూదనరావు, కుమారి కాంచన, నాగభూషణం, గుమ్మడి, కుమారి రమాప్రభ, శ్రీమతి అంజలీదేవి, సంగీత దర్శకుడు శ్రీ ఆదినారాయణరావు, రచయిత శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ, కళ్యాణ నిర్వాహకులు శ్రీ ఎం. వి. రాఘవయ్య పాల్గొన్నారు.

అడిగిన వెంటనే తమ అభిప్రాయాలను, విమర్శలను తెలియజేసిన అసంఖ్యాక ఆంధ్ర ప్రేక్షక మహాశయులు, ఆంధ్ర ప్రజానీకాన్ని అందరినీ కాకపోయినా కొందరినైనా స్వయంగా కలుసుకొని వారి అభిప్రాయాలు తెలుసుకొనడం, వారి ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేయడం తమ పర్యటన ఉద్దేశమని శ్రీ మధుసూదనరావు పర్యటన సందర్భంలో ప్రేక్షకులకు వివరించారు. ఆయా చోట్లలో వచ్చిన విమర్శలకు ఆయన సముచిత రీతిని తన సమాధానాలు తెలియజేశారు.

నవయుగ ఫిలింస్ జనరల్ మేనేజరు శ్రీ కాట్రగడ్డ నరసయ్య, అసెంబ్లీ (ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన శ్రీ కె. అంకిరెడ్డి కూడా యీ పర్యటన బృందంలో వున్నారు.

మోసగాళ్లకు మోసగాడు లో కృష్ణ, వాగభూషణం

బ్లూలు ఆమె దుస్తులకు అతుకులుగల తెలుపుదనమునుయిచ్చేయి

ఇప్పుడు టినోపాల్ వాటిని కళ్లు మిరుమిట్లు గొలిపేలా తెల్లగా చేస్తుంది



16 పైసల ఒక పాకెట్ బాల్టీలు బట్టలను నల్లు మిరుమిట్లు గొలిపేలా తెల్లగా చేస్తుంది
ఇవన్ పైలట్:
రె

లాటరీ టిక్కెట్లు

ప్రత్యేక బహుమతి రు. 3 లక్షలు గల తమిళనాడు 5 వరుసలు రూ. 6—25,పంజాబు 21 లక్షలు 10 వరుసలు రూ. 11—00 పైసూరు 5 లక్షలు 5 వరుసలు రు.6—25 ఎం.ఒ. చేసిన రిజిస్టర్డు తపాలా ద్వారా పంపబడును.తమిళనాడుగ్రూపు 250 టిక్కెట్లు రూ. 6—25. 200 టిక్కెట్లు రు. 5.25 మరియు రు. 1—30, పైసూరు 1—30 కేరళ రు. 1—30 గ్రూపులు కూడ గలవు. క్రింది వీరికు ఎం. ఒ. చేయగోరదమైనది N.M. Arunachalam, 152, Nehrujiroad, Villupuram (S.A.D.t

Titex REGD. T.M.
లైటెక్స్ దీపం ప్రకాశముగా మండి అధిక కాలము మనును
ఆర్. శాంతిలాల్ ఎలెక్ట్రిక్ కం. 35, ఇజరా వీధి, కలకత్తా-1.

లాటరీ టిక్కెట్లు

ప్రత్యేక బంపరు ప్రైజు రూ. 3 లక్షలు గల తమిళనాడు 5వరుసలు రూ. 6—25లను పంజాబు 21 లక్షలు, 10 వరుసలు రు. 11.25లను, పైసూరు 5లక్షలు 5వరుసలు రు. 6—25 లను ఎం. ఒ. చేసిన రిజిస్టర్డు తపాల ద్వారాపంపబడును. తమిళనాడు గ్రూపు250 టిక్కెట్లు రు.6—25 200 టిక్కెట్లు రూ. 5—25 మరియు గ్రూపు రూ. 1—30, పైసూరుగ్రూపు రూ. 1—30 గలవు. ఎం. ఒ. చేయండి. A.R.Muthusolayappan 52-A. Mariamman Koil St Tindivanam (s.ADt.)

అనూరాధ ఆర్ట్ ప్రొడక్షన్స్
అనూరాధ
నిర్మాత: S.V.ప్రభాకరరెడ్డి
స్క్రీన్ప్లే - దర్శకత్వం: P.చంద్రశేఖరరెడ్డి B.A.,
సంగీతం: K.V.మహాదేవన్ డైరక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: S.వెంకటరత్నం
లక్ష్మీ కలర్స్
LAKSHMI

రేపు శుక్రవారం
రాత్రి 8 గంటలకు
గొప్ప ప్రారంభం
అమెరికాలోకెల్లా బిగ్గెస్టమైనది
గ్రేట్ ఓరియంటల్ సర్కస్
ఆవుడి లవలస
(రైల్వేగేటుదగ్గర)
*
22—8—71 ఆదివారం మాత్రమే2ఆటలు
తరువాత ప్రతి రోజు 2 ఆటలు
సా. 6—30, రా. 10—00 గంటలకు
ప్రతి శుక్ర, శని, ఆదివారం 3 ఆటలు
మ: 3, సా: 6.30, రా: 10 గంటలకు



ప్రదర్శనలో ముఖ్యాకర్షణలు
* ఎరీనాలో ఒకే సమయంలో 18 సింహములు, పులులచే ప్రదర్శనలు మొట్టమొదటిసారిగా పరిచయము చేయబడుచున్నవి
* టికటులో క్రాస్ ఫ్లయింగ్ ట్రపీజు
* చాలా ఎత్తుమీద తాళ్ళకిందుగ చేయు బ్యాలెన్సు.
* మనోహర్ బక్ శాండో గారిచే కండరములు ప్రదర్శనము అత్యద్భుతము.
SUVARNA